# సూర్య

నేటి దినపత్రిక

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 01 మార్చి 2024 | పేజీలు 13


## ఏ నిమిషానికి..
# ఏమి జరుగునో?





- శింగనమల చిత్రాలు... బహువిచిత్రం!
- రిస్క్ తీసుకుంటున్నారా?
- ప్రయోగం సక్సెస్ అవుతుందా?
- టిడిపి పగ్గాలు పాతవారికే.!
- మౌనం వెనుక మర్మమేంటో..
- హను'శ్రీ 'మంతుడు అసాధ్యుడేనా?!
- ఎగిరిపోతే ఎంత తాయిలం దక్కుతుందో...?

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్**

కీలక నియోజకవర్గం శింగనమలలో అనూహ్యమైన మార్పు, సిట్టింగ్ ఎమ్మెల్యేకి అధికార పార్టీ అవకాశం ఇవ్వకుండా యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ఇంచార్జ్‌గా నియమించింది. ఇందులో కీలకమైన నియోజకవర్గం లో ఒక సామాన్యునితో ప్రయోగాల అంటూ పార్టీల్లో చర్చ జరుగుతుంది. కొందరైతే విపక్షాలకు చెక్ పెట్టాలంటే ఆ మాత్రం స్టాటజీ ఉండాలంటున్నారు. మరోవైపు పార్టీలో అలిగిన వారిని బుజ్జగించి అక్కున చేర్చుకునే పనిలో కొందరు, అలాగే అసమ్మతివారులకు ఎరవేసే పనిలో మరికొందరు పుట్టుకొచ్చారు. దీంతో శింగనమల చిత్రాలు బహువిచిత్రం..

మిగతా 2లో

## సిరులు కురిపిస్తున్న
# ఆరోగ్యశ్రీ




- అవసరం లేకపోయినా శస్త్ర చికిత్సలు
- రోగుల గోడు పట్టని వైద్యాలయాలు
- చోద్యం చూస్తున్న అధికారులు
- ఇష్టానుసారంగా వ్యవహారం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

పేదల పాలిట వరంగా మారిన ఆరోగ్యశ్రీ వ్యవహారంలో అన్ని లొసుగులు బహిర్గతం అవుతున్నాయి. లేని రోగులను సృష్టించడం వారికి వైద్యాన్ని అందించడం లక్షలకు లక్షలు బిల్లులు చేసుకోవడం ప్రైవేటు ఆసుపత్రులకు ఇదో కొత్త రకం దందాగా మారింది. అవసరం లేకపోయినా చిన్నపాటి గాయం అయినా వారికి పెద్ద శస్త్ర చికిత్సలు చేసే లక్షలకు లక్షలు కాజేస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల వ్యవహారాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వీటికి సంబంధించి అధికారుల పర్యవేక్షణ లోపం, మామూళ్ల మత్తులో అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా నిర్వహించేందుకు వైద్యులు కొత్త కొత్త ఆలోచనలతో వ్యవహారం మొత్తం మూడు పువ్వులు ఆరు కాయలుగా చక్కపెట్టేస్తున్నారు. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు వాటి గురించి కూడా పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో తూగుతూ ఈ వ్యవహారం అంతా గోప్యంగానే ఎవరి కంటా పడకుండా యథేచ్ఛగ సాగిపోతుంది. దీనికి ఉన్నతాధికారుల అండదండలు ఉన్న నేపథ్యంలోనే ఈ వ్యవహారం అత్యంత సాఫీగా కొనసాగుతోందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వారిని ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకెళ్తారు. అక్కడ వివిధ కారణాలతో ఆరోగ్యశ్రీ వర్తించేందుకు రెండు రోజుల సమయం పడుతుందని ఈ సమయానికి సంబంధించిన బిల్లులను రోగి భరించుకోవాల్సి వస్తుందని సమాధానం చెబుతారు. ఇక్కడే అసలైన తిరకాసు ఉంది. ఎప్పుడైతే రోగి ఆరోగ్యశ్రీ కింద ఆసుపత్రిలో చేరుతాడో అప్పుడే అతనికి వైద్యం పూర్తిగా ఆరోగ్యశ్రీలో లభిస్తుంది.

ఈ వ్యవహారాన్ని చెప్పకుండా రెండు మూడు రోజులకు సంబంధించిన బిల్లులను

02

## జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం
# రసాభాస

- జడ్పీటీసీలకు కనీస మర్యాద ఇవ్వని అధికారులు ఎందుకు
- ప్రజా సమస్యలను అడిగే హక్కు లేదా?
- పోలీసులతో అరెస్టు చేయిస్తాం అనడం దేనికి సంకేతం?
- స్టాండింగ్ కమిటీ సమావేశం జరుగుతుంటే సభ్యులను ఆహ్వానించాలని తెలియదా అంటూ గరం గరం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో గురువారం ఉదయం నిర్వహించిన జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం రసాభస కొనసాగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం మధ్యాహ్నం 12 గంటలకు గరం గరంగ ప్రారంభమైంది.



04

## కళ్యాణదుర్గానికి
# జన సందోహంతో సురేంద్రబాబు

- ఘన స్వాగతం పలికిన శ్రేణులు
- కార్యకర్తల్లో నూతన ఉత్సాహం
- ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని హామీ

04

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

అమిలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గానికి గురువారం చేరుకున్నారు. భారీ జన సందోహం మధ్య ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. గురువారం ఉదయం అనంతపురం నగరంలోని కోర్టు రోడ్డు నుంచే ఆయన అభిమానులు అత్యంత వైభవంగా ఆయనకు స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున కేరింతలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీతోఅనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి చేరుకున్న ఆయన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.



> ఎన్నికల సమయంలో ఆయా ప్రాంతాలలో పని చేస్తున్న సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. కానీ తాడిపత్రి ప్రాంతంలో పనిచేసే ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ళ కు అవి వర్తించవని అర్థమవుతుంది. వారు గత కొన్ని ఏళ్ల నుంచి మకాం వేశారు. తాడపత్రి సబ్ డివిజన్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన, జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో పనిచేస్తున్న మరో హెడ్ కానిస్టేబుల్ గత 15 ఏళ్లుగా ఇక్కడే మకాం వేశారు.

## ఆ కానిస్టేబుళ్లు ఏళ్ళ తరబడి
# ఇక్కడే మకాం



- ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతరు
- 15 ఏళ్లుగా తాడపత్రి లోనే విధులు
- అధికార పార్టీకి గులాం గిరి

**తాడిపత్రి రూరల్, మేజర్ న్యూస్**

గడిచిన ఎన్నికల సమయంలో కూడా ఇక్కడే విధులు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. వీరిద్దరూ నిత్యం అధికార పార్టీ వారికి తొత్తులుగా వ్యవహరిస్తూ ఎన్నికలలో వారికి అనుకూలంగా పనిచేస్తుంటారు. శాఖపరమైన సమాచారం మొత్తం వారు అధికార పార్టీ నేతలకు చేరవేయడమే లక్ష్యం గా చేసుకొని విధులు నిర్వహిస్తుంటారు. వీరిద్దరిపై తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల కమిషన్ ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషను ఫిర్యాదు చేశారు.

మిగతా 3లో



## కౌన్సిల్ సమావేశంలో
# రచ్చ రచ్చ

### శాశ్విత నీటి సమస్య పరిష్కారం ఎప్పుడు

- ఆధికారులపై మండిపడ్డ కౌన్సిలర్లు
- కౌన్సిల్ ఫోరం లేకుండానే సమావేశం

04

## నూతన గృహ ప్రవేశంకు హాజరైన వైసిపి కన్వీనర్ ఎం వన్నూరుస్వామి



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రము నందు వైసిపి సీనియర్ నాయకుడు సింగాడి జగదీశ్, మరియు వైసిపి కార్యకర్త రాజప్ప నూతన గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి హిరేహాల్ మండలం వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, మండల ఎంపిడిఓ రఘునాథ్, మండల ప్రత్యేక అధికారి బలరామ్, మహేష్ లు విచ్చేసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు గొల్ల సురేష్, విద్య కమిటి ఛైర్మన్ తొండే వెంకటేశ్, శివ రెడ్డి, తిమ్మరెడ్డి, ఇమ్రాన్ ఖాన్, లోకేష్, గౌసిద్ద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప స్వామి ఉత్సవం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని చందన గ్రామంలో గురువారం వీరప్ప స్వామి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బీరప్ప స్వామి ఆల యం వద్ద నుంచి భక్తులు ఉత్సవ విగ్రహాన్ని తలపై ఉంచు కొని ఊరేగింపు చేశారు. అనంతరం భక్తి పాటలు ఆల కిస్తూ స్వామి వారిని ఊరేగింపు నిర్వహించడం జరిగింది. భక్తులు బీరప్ప స్వామికి ముక్కులు తీర్చుకున్నారు.

## ఈ సెల్ టవర్ మాకొద్దు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి కాలనీలో సెల్ఫోన్ టవర్ ఏర్పాటు చేయొద్దు అంటూ ఆ కాలనీవాసులు భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం వినతి పత్రంను ఎమ్మార్వో ఇవ్వాలని వెళ్లగా అక్కడ ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడంతో ఆర్ఐకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. సెల్ టవర్ ఏర్పాటు కాలనీ వాళ్లకు ఇష్టం లేదని అందులో కాలనీలో తేజ స్కూల్ ఉందని వాటి వల్ల చిన్న పిల్లలకు అనారోగ్య సమస్య వచ్చే అవకాశం ఉందని అధికారులు వీటిని దృష్టిలో పెట్టుకొని సెల్ టవర్కు అనుమతి ఇవ్వద్దంటూ ఆర్ఐకు వినతి పత్రాన్ని సమర్పించారు.

## వివాహ మహోత్సవంకు హాజరైన మెట్టు విశ్వనాథ్ రెడ్డి



**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణం లో నేసేపేట నందు జరిగిన మోటయ్య రాజన్న కూతురు లలిత వెడ్స్ శివకుమార్ ల వివాహానికి రాయదుర్గం యువనేత మెట్టు విశ్వనాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు ఒకరిపై ఒకరు విశ్వాసంతో నమ్మకంతో నిండు నూరేళ్లు అన్యోన్య దాం పత్యంతో మెలగాలని రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంకు మాజీ అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, దిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సకాలంలో న్యాయం చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు

### ల్యాప్ టాప్, విలువైన డాక్యుమెంట్లు కల్గిన బ్యాగును (పోగొట్టుకున్న) ముట్టజెప్పడంతో కృతజ్ఞతలు తెలియజేసిన బాధితుడు

### అనంతపురం త్రీటౌన్ సి.ఐ ఆధ్వర్యంలో పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం త్రీటౌన్ పోలీసులు గురువారం మంచి పని చేశారు. బెంగుళూరు నుండీ హైదరాబాద్ వెళు ,న్న ఓ కారులో తెలంగాణకు చెందిన దివేష్ గుప్తా ప్రయాణించారు. గురువారం ఉదయం అనంతపురం ఆర్టీసీ బస్టాండు వద్ద సదరు కారు డ్రైవర్ దివేష్ గుప్తాను దింపేసి వెళ్లిపోయారు. ఆ కారులో ల్యాప్ టాప్, విలువైన డాక్యుమెంట్లు కల్గిన బ్యాగును మరచిపోయాడు. కొద్దిసేపటికి గుర్తు తెచ్చుకునేలోపే కారు హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లి పోయింది. ఆ కారు నంబర్ కూడా దివేషా గుప్తా గుర్తుంచుకోలేదు. వెంటనే అనంతపురం త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. సి.ఐ ధరణీ కిశోర్ మరియు ఆయన సిబ్బంది రంగంలోకి దిగారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఉన్న ఈ సర్వేలెన్స్ కు అనుసంధానమైన నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న సి.సి.కెమేరాల ద్వారా ముందుగా కారు నంబర్ గుర్తించారు. తద్వారా కారు యజమానిని గుర్తించి ఆయనను కాంటాక్టు చేశారు. వెంటనే ఆ బ్యాగును తెప్పించి దివేష్ గుప్తాకు అప్పగించారు. ల్యాప్ టాప్ తో పాటు విలువైన డాక్యుమెంట్లు కల్గిన బ్యాగును పోలీసులు సకాలంలో స్పందించి చాకచక్యంగా తెప్పించి అప్పగించడంపై ఆయన పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్ మరియు ఆయన సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

# ఏ నిమిషానికి.. ఏమి జరుగునో?

మొదటి పేజీ తరువాయి

ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు నేతల గుండెల్లో గుబులు రేపుతున్నాయి.

### ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారో.. ఆపార్టీదే అధికారం

వివరాల్లోవెళితే శింగనమల నియోజకవర్గం విషయంలో ఒక ఆచారం కొనసాగుతోంది. ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తాడో... ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని పలుమార్లు రుజువైంది. పేరుకి ఎస్సీ నియోజకవర్గమైనప్పటికీ వైఎస్ఆర్సిపిలో రెడ్ల ఆధిపత్య పోరు నడుస్తోంది , ఇక టీడీపీలో అయితే రెడ్లు, కమ్మ సామాజిక వర్గపోరు పార్టీలోనూ అధికంగానే వుంది. అయితే వైయస్ఆర్సీపీ ఆవిర్భావం నుంచి కూడా శింగనమల నియోజకవర్గంలో జొన్నలగడ్డ పద్మావతి 2014 ఎన్నికల్లో పోటీ చేసి టిడిపి అభ్యర్థి యామిని బాల చేతిలో ఓటమి పాలయ్యారు. జొన్నలగడ్డ పద్మావతి 2019 ఎన్నికల ఫలితాల్లో టిడిపి అభ్యర్థి బందారు శ్రావణిశ్రీ పై 46వేల ఓట్లు పైచిలుకు మెజారిటీతో విజయం సాధించారు. అయితే శింగనమల నియోజకవర్గ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో మాల ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జొన్నలగడ్డ పద్మావతికి 46 వేల ఓట్లు వచ్చాయంటే అన్ని కులాలకు సంబంధించిన ఓటర్లు మెజార్టీలో భాగస్వాములయ్యారనేది నగ్న సత్యం.

ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో ప్రస్తుతం ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ, వైసిపి అభ్యర్థి వీరాంజనేయులు పోటీ పడుతున్నారు. అయితే నియోజకవర్గ వ్యాప్తంగా రెండు లక్షల 40 వేలకు పైగా ఉన్న ఓటర్లలో 50వేల పైచిలుకు ఓట్లు ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవి. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలు ఎవరి వైపు ఎక్కువగా మొగ్గుచూపుతారు అన్నదానిపై తీవ్ర ఉత్కంఠ. ముఖ్యంగా ఇటు వైసిపి లోను, అటు టిడిపిలోను ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చాలంటున్న నేతల్లో ఎక్కువ శాతం మంది అగ్రవర్ణాలకు చెందిన రెడ్డి, కమ్మ సామాజిక వర్గం వారే ఉన్నారు.

### మౌనం వెనుక మర్మమేంటో..

కొందరు వైసీపీ, టీడీపీకి చెందిన నాయకులు మౌనం వహిస్తున్నారు. మీరి మౌనం వెనుక ఉన్న రహస్యం అనుకూల శత్రువులుగా మారడమా? అన్న సందేహాలు కూడాలేకపోలేదు. మరికొందరు నేతల సరళి అయితే మాకు అభ్యర్థి ఇష్టం లేదు అంతేకానీ పార్టీకి ఓటేస్తాం.. అంటూ ఆయా పార్టీలకు చెందిన నాయకులు బహిర్గతంగా చెప్పుకుంటున్నారు. అలా వేస్తే అభ్యర్థికి ఓటేసినట్టు కాదా... ఇదే నాయకులు మదిలో ద్వంద్వ వైఖరికి నిదర్శనం.

### హను'శ్రీ 'మంతుడు అందరివాడేనా.!

బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ధిక్కారస్వరం వినిపించే కొందరు నాయకుల నాడి పట్టేందుకు పసుపల హనుమంత రెడ్డి.. కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈయన రకరకాల భవిష్యత్తు గ్యారెంటీలతో ముందుకు పోతున్నట్టు సమాచారం. ఇదేగనుక షురూ అయితే మార్చి 10లోపు చేరికలు ఉంటాయని టీడీపీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు వైసిపి నాయకులు మమ్మల్ని చర్చించకుండానే అభ్యర్థి ఎంపిక ఎలా చేస్తారంటూ నియోజకవర్గంలో మాకు గుర్తింపు లేదంటు న్నారు. అయితే ఇలాంటి వైసిపి అసమ్మతి వాదులను టీడీపీలో చేరవేసేందుకు హనుమంతుడే సరైనోడంటున్నారు.

### ఎగిరిపోతే ఎంత తాయిలం దక్కుతుందో?

ఇరు పార్టీలకు చెందిన కొంతమంది నేతలు... వారి వారి అనుచర గణంతో సాదాసీదా చర్చలు కూడా జరిపారు. గుట్టు చప్పుడు కాకుండా చర్చలు జరపడంలో వారు సక్సెస్ అయినప్పటికీ, పక్క పార్టీలోకి వెళితే...మనకు ప్రాధాన్యత ఉంటుందా లేదా అన్న దానిపై మథనపడుతున్నారు. మాకు జగన్‌ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యమని వైసిపి నాయకులు అంటుంటే, టిడిపి నాయకులు మాకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడం మా ముందున్న లక్ష్యం అంటూ అభ్యర్థులను మేం పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదంటు.. కప్పదాట్లు వేస్తున్నారు. ఏది ఏమైనా ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కొంతమంది అసమ్మతి రాగం వినిపించే నాయకులు ఎగిరిపోతే ఎంత తాయిలం దక్కుతుందోనని వారిలో వారే చర్చించు కుంటున్నారు.

# సిరులు కురిపిస్తున్న ఆరోగ్యశ్రీ

మొదటి పేజీ తరువాయి

రోగి ఖాతాలో వేస్తారు. దీనికి సంబంధించి సులువుగా 50వేల వరకు వసూలు చేస్తారు. ఇక మూడవ రోజు నుంచి ఆరోగ్యశ్రీ వర్తించిం దని చికిత్సలను మొదలుపెడతారు. తీరా వైద్య చికిత్సలు ముగించిన తరువాత వారికి మందులను ఉచితంగా ఇయాల్సిన పరిస్థితి ఉంది. వాటిని ఎలాగోలా తప్పించి వ్యవహారాన్ని చక్కదిద్దేస్తారు.

ఇది మరో రకమైన మోసం అసలు ఎలాంటి ఇబ్బందులు లేకపోయినా చిన్నపాటి వైద్య పరీక్షలను నిర్వహించి మీకు శస్త్ర చికిత్స ఇప్పుడే అవసరమని దానికి సంబంధించి ఆరోగ్యశ్రీలో వైద్య సేవలను చేస్తామని వారిని బెడ్ మీద పడుకోబెట్టి ఒక ఫోటో తీసుకుంటారు. ఇక రెండు మూడు రోజులపాటు వైద్య సేవలను అందించినట్లు చిన్నపాటి షో చేస్తారు. ఇక అనంతరం ఈ రోగికి పూర్తిస్థాయిలో ఆరోగ్యశ్రీలో వైద్య సేవలు అందించినట్లు నివేదికలు సిద్ధం చేస్తారు. వైద్య సేవలు పొందిన వారికి ఎంతో కొంత మొత్తాన్ని చెల్లించి వారిని సాగనంపి మిగతా వ్యవహారాన్ని వీరే చెక్క పెడతారు. ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా బిల్లులను చేసుకుంటున్న వైనం పెద్ద ఎత్తున మోసం గ సాగిపోతుంది.

### ప్రభుత్వ ఆసుపత్రిలోనూ వదలని కేటుగాళ్లు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితంగా అందించాలి కానీ ఇక్కడ చేయి తడపందే ఎలాంటి సేవలు అందించబోమని నిక్కచ్చిగా చెప్పేస్తారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందాలంటే వారికి బిల్లులు రావాలంటే తప్పనిసరిగా ఎంతో కొంత చెల్లిస్తే గాని బిల్లులను చేయమని అక్కడ విధులు నిర్వహించే వారు రోగులు వారి సహాయకులను వేధించుకు వేసారి పోయేలా చేస్తున్నారు. ఈ వ్యవహారంపై కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం మొత్తం కొనసాగుతోందని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో బిల్లులు అందిస్తే వాటిని నమోదు చేసేందుకు కూడా అక్కడ విధులు నిర్వహించే కంప్యూటర్ ఆపరేటర్లు తమకు 100 నుంచి 500 వరకు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం మొత్తం అధికారుల కనుసన్నలలోనే కొనసాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అన్నీ తెలిసినా కళ్ళు మూసుకున్న అధికారులు

జిల్లా వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వ్యవహారం మొత్తం అత్యంత దౌర్భాగ్యంగా కొనసాగుతోంది. దీనికి సంబంధించి ఉన్నతాధికారులు ఇది అత్యంత విశ్వసనీయత కలిగినదని ఈ వ్యవహారం మొత్తం పై స్థాయిలో కొనసాగుతుందని ఎలాంటి అనుమానాలు అవసరం లేదంటూ కలరింగ్ అందిస్తారు. రోజుకు ఒక ఆరోపణలు వస్తున్న వ్యవహార మొత్తం ఇష్టానుసారంగా కొనసాగుతున్న అధికారులు వాటి గురించి దృష్టి పెట్టకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో అన్ని వ్యవహారాలు చక్కబెడుతున్నారని పెద్ద ఎత్తున విమర్శలు గుప్పుమంటున్నాయి. జిల్లాలోని ఉన్నతాధి కారులు ఈ వ్యవహారంపై అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి

### కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపిన న్యాయ సాధన సభ

### కాంగ్రెస్ మేనిఫెస్టోతో విజయం తథ్యం

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొడుపాటి రామనాయుడు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని, ఉరవకొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పొడపాటి రామానాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎరితాత దేవాలయం నందు గురువారం కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొడపాటి రామానాయుడు మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి పార్టీతోను, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పాలనపై ప్రజలు విసుగు చెందారన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక



హొదా, రైల్వే జోన్లతోపాటు పెద్ద పరిశ్రమలు రావాలన్న ఉన్న పరిశ్రమలు ప్రైవేటుపరం కాకుండా ఉండాలన్న అది కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి 5000రూపాయలు పెన్షన్ ఇస్తోందని అనంతపురంలో జరిగిన న్యాయసాధన సభలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు వైస్ షర్మిల ప్రకటించారన్నారు. దీంతోపాటు రైతులకు రుణమాఫీ, స్త్రీలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర వాటిపై ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేస్తోందన్నారు. ఉరవకొండ నియోజకవర్గం నుండి అనంతపురంలో జరిగిన న్యాయ సాధన సభకు తరలివచ్చిన కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ బాబు షా, సిపిఎం కార్యదర్శి భీమన్న, సిపిఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సయ్యద్ గులాంషా ఖాద్రీ రహంతుల్లా అలై దర్గా ఉరుసు

### హాజరైన వెంకట శివుడు యాదవ్, బండారు ఆనంద్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణ పరిధిలోని పోర్టర్ లైన్ నందు హజరత్ సయ్యద్ హబీబుర్ రహమాన్ ఉర్ఫ్ సయ్యద్ గులాంషా ఖాద్రీ రహంతుల్లా అలై స్వాములు వారి 64వ ఉరుసు ఉత్సవంకు ముస్లిం మతపెద్దల ఆహ్వానం మేరక ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ మరియు గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ హాజరై దర్గా నందు చదింపులు చేసి ప్రజలు అందరు అయు ఆరోగ్యాలతో సుఖ సంతషాలతో ఉండాలని దేవుడిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండలం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పాత్రికేయుడు నాగరాజును పరామర్శించిన జనసేన పార్టీ సమన్వయకర్త



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణ ప్రముఖ పాత్రికేయుడు గోరంట్ల నాగరాజుని గుంతకల్లు నియోజక వర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పరామర్శించారు. గత కొద్దిరోజులు క్రితం యాక్సిడెంట్ కారణంగా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఇంట్లో ఉన్న పట్టణ పాత్రికేయ మిత్రుడు గోరంట్ల నాగరాజును పర్యామర్శించి తన వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, సీనియర్ నాయకులు కసాపురం నందా, సుబ్బయ్య, కథలగేరి అంజి, అమర్, అనిల్ కుమార్, లారెన్స్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన టిడిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని కోన చిత్రంలో గురువారం జరిగిన ఓ వివాహానికి టిడిపి సీనియర్ నాయకులు చవ గోపాల్ రెడ్డి గురువారం కొనుపులపాడు గ్రామానికి చెందిన మనోహర్, సుహాసిని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు రుద్రమ నాయుడు, గండికోట లక్ష్మణ్, బొట్టుశేఖర్, మధురాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

### - కలెక్టరేట్ ఎదుట ధర్నాలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి జే. రాజారెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జె. రాజారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం అనంత కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.



ధర్నాలో రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1996వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని, ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనుట కొరకు ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ , ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈ సంక్షేమ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేసుకొని సంక్షేమ కార్డులు పొంది సంక్షేమ ఫలాలు అనుభవిస్తూ ఉన్నారన్నారు, అయితే ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన అప్పటి నుండి పని చేయు ప్రదేశములలో ప్రమాదములు వలన మరణించిన లేక సహజ మరణం చెందిన లేదా ప్రమాదం వలన శాశ్వత అంగవైకల్యం లేక పాక్షికంగా అంగవైకల్యం కలిగిన కార్మికులకు వారి కుటుంబమునకు ఇచ్చే పారితోషిక ములతోపాటు భార్య లేదా కుమార్తెలకు 2 కాన్పులకు ఇచ్చే పారితోషికములు మరియు కార్మికుల పిల్లలకు ఇచ్చే స్కాలర్ షిప్ ని నిలిపి వేశారన్నారు. దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్లో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జాఫర్, శ్రీనివాసులు, పవన్ కుమార్, హరి, రోషన్ బి, సావిత్రి, భవాని,తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన కౌన్సిలర్ మల్లికార్జున

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడపత్రి పట్టణానికి వచ్చేసిన మంద కృష్ణ మాదిగను బుధవారం కౌన్సిలర్ మల్లికార్జున మర్యాదపూర్వక కలిశారు. మాదిగల పై జరుగుతున్న దాడులను వివరించారు. అలాగే గతంలో తన పై జరిగిన దాడిని, బనయించిన అక్రమ కేసులను మందకృష్ణ మాదిగకు వివరించినట్లు తెలిపారు. మందకృష్ణ మాదిగ జరిగిన అన్యాయాన్ని కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చినట్లు కౌన్సిలర్ మల్లికార్జున తెలిపారు.

### రోగులకు అన్యాయం జరిగినా

# పట్టించుకోరా?

### ఇంచార్జ్ డిఎంహెచ్ఓ ను నిలదీసిన జై భీమ్ పార్టీ నాయకులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రోగుల గోడు పట్టకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలని నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం లో గురువారం జై భీమ్ పార్టీ నాయకులు ఇన్చార్జ్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుజాతను నిలదీశారు. ఆరోగ్యశ్రీ కింద కల్లూరు గ్రామానికి చెందిన చిదంబరి వరలక్ష్మి దంపతులకు వైద్యాన్ని అందించిన నగరంలోని సాయి నగర్ మూడవ క్రాస్ లో ఉన్న సాయి రత్న ఆసుపత్రి యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని జై భీమ్ పార్టీ నాయకులు నరేష్ తో పాటు పలువురు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అంశానికి సంబంధించి తమ దృష్టికి ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఈ అంశంలో తాము ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడం అత్యంత దారుణం అంటూ వారు మండిపడ్డారు. బుధవారం నగరంలోని సాయిరత్న ఆసుపత్రి ఎదుట బాధితులు ఆందోళన చేసిన నేపథ్యంలో వారి సమస్యను పరిష్కరిస్తామని పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇతర శాఖల అధికారులపై నెట్టి ఎవరికి వారు చేతులు దులుపుకుంటున్నారని వారు తీవ్రంగా మండిపడ్డారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు తెలియజేశరు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఫిర్యాదు చేస్తే తప్పనిసరిగా చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఆ కానిస్టేబుళ్లు ఏళ్ళ తరబడి ఇక్కడే మకాం

మొదటి పేజీ తరువాయి

అయితే వీరిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా ఎస్పీ శాఖ పరమైన చర్యలు తీసుకుని బదిలీ ఉత్తర్వులను కూడా జారీ చేశారు అని విశ్వసనీయ సమాచారం. కానీ సంబంధిత కింది స్థాయి అధికారులు డిఎస్పి సిఐలు ఉన్నతాధికారులు ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ వారిద్దరిని అక్కడే విధుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు. వీరిపై అధికార పార్టీ అధికారులకు పూర్తి నమ్మకంతోనే ఈ వ్యవహారం కోన సాగుతోందని దీనికి ఈ విధానమే ప్రధాన నిదర్శనం అంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## బెలుగుప్పలో అగ్ని ప్రమాదం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక బీసీ కాలనీ దగ్గర పెద్దమ్మ గుడి వద్ద గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ సెక్రెటరీ వెంకటేశులు, వైయస్ సర్పంచ్ పాతన్న స్వచ్ఛభారత్ కార్మికులు, స్థానికులు ప్రజలు వెళ్లి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు అతి కష్టం మీద స్థానికలతో కలిసి మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. మంటలు వ్యాపించి ఉంటే బీసీ కాలనీ గృహాలతో పాటు పశు గ్రాసం కోసం నిల్వ ఉంచిన గడ్డివాములు మంటలకు ఆహుతి అయ్యేవని స్థానికులు ప్రజలు అన్నారు. దొడ్డి కల్లాలు అధికంగా ఉండటంతో పెద్ద నష్టం తప్పిందన్నారు.

## లారీ, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలం హంచనహాల్ వద్ద లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన గురువారం సాయంత్రం సమయంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు వజ్రకరూరు మండలం కమలపాడు గ్రామానికి చెందిన రాజేష్ (28) అనే యువకుడు మేనత్త శాంతమ్మను వారి స్వగ్రామం గడేకల్లు కు వదలిపెట్టిరావడానికి గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. హంచనహాల్ వద్ద జిబిసి కాలవ దాటిన తర్వాత వెనుకవైపు నుండి వేగంగా వచ్చిన లారీ ఢీకొంది ఈ ఘటనలో రాజేష్ కిందపడిపోగా అతని తలపై లారీ చక్రం వెళ్లింది. దీంతో తల చిద్రమై అక్కడికక్కడే మృతి చెందాడు. శాంతమ్మ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. లారీ కుడా పల్టీకొట్టింది. లారీ డ్రైవర్ కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. విడపనకల్లు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. విషయం తెలుసుకున్న రాజేష్ కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు.



## సీఐకు ఫిర్యాదు చేసిన వాల్మీకి సంఘం సభ్యులు

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** వాల్మీకులను కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు బుధవారం రాత్రి రాయదుర్గం సీఐ ప్రసాద్ బాబుకు ఫిర్యాదు చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాల్ మండల కేంద్రముకు చెందిన పయ్యావుల ఆనంద్, గొల్ల గోవింద్ ల మధ్య ఆర్థికపరమైన వ్యవహారాల సంబంధించి గొడవలు జరిగాయని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆనంద్ చరవాణి ద్వారా గొల్ల గోవిందుతో డబ్బు విషయమై ప్రస్తావన చేస్తూ ఎక్కడున్నావ్ అని ప్రశ్నించగా డబ్బు తీసుకున్న వ్యక్తి వాల్మీకి కళ్యాణ మండపంలో ఉన్నానని తెలపడంతో వాల్మీకులను కులం పేరుతో దుర్భాషలాడారని వారు ఇచ్చిన ఫిర్యాదులు తెలిపారు. వాల్మీకులకు ఎలాంటి సంబంధం లేకపోయినా రాయడానికి కూడా వీలులేని అసభ్యకర పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసమని ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో చెప్పారు. రాయదుర్గం సీఐకు ఇచ్చిన ఫిర్యాదు నకలను వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప సూచనల మేరకు కళ్యాణదుర్గం డి.ఎస్.పి, జిల్లా ఎస్పీ లకు పంపనున్నట్లు వాల్మీకి సంక్షేమ సేవాసమితి కార్యదర్శి ఎన్.టి. సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు రవిచంద్ర తెలిపారు. సిఐ కు ఫిర్యాదు చేసిన వారిలో ఆ సేవా సమితి సభ్యులు సిద్ధ లింగప్ప, గిడ్డ తిప్పేస్వామి, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తయ్య తదితరులు ఉన్నారు.



## చౌడేశ్వరి దేవి ధ్వజస్తంభ ప్రతిష్ట ఊరేగింపు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని అతి పురాతనమైన సంత మార్కెట్లో ఉన్న చౌడేశ్వరి దేవి ఆలయ నూతన అమ్మవారి పున ప్రతిష్ట కార్యక్రమం మహోత్సవం గురువారం నిర్వహించారు. గత రెండు రోజులుగా అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ గురువారం నవగ్రహ దేవత మహోత్సవాలు మంగళహారతులతో పాటు సాయంత్రం 108 కలశాలతో అష్టావధాన సేవ నూతనంగా అమ్మవారి విగ్రహం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటల సమయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రాచరాల నడుమ ప్రతిష్ట కార్యక్రమం చేశారు. ఉదయం ఆలయంలో హెూమా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు, భక్తాదులు పాల్గొన్నారు.

### పల్స్ పోలియో నిర్వహణకు
# పకడ్బందీ చర్యలు
## వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఫిబ్రవరి 3న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నిర్దేశించిన అన్ని పోలింగ్ బూతులలో పోలియో చుక్కల నిర్వహణకు పకడ్బందీ చర్యలు ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం పై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని ప్రాంతాల్లో 5ఏళ్లలోపు వయసున్న పిల్లలు 4318మంది ఉన్నారని, వీరిలో వంద శాతం పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. మార్చి 3వ తేదీన నిర్దేశించిన అన్ని బూతులలో చిన్నారులకు పోలియో చుక్కలు విధిగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. తిరిగి మార్చి 4, 5వ తేదీలలో గడపగడపకు వెళ్లి పిల్లలను గుర్తించి వారికి చుక్కల మందు వేయాలని అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో 25 పోలింగ్ బూతులలో పోలియో చుక్కలు వేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు గుర్తు చేశారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అన్న విషయాన్ని ప్రజల్లో విస్తృతం చేసేందుకు గ్రామాల్లో పోలియో నిర్మూలలపై అవగాహన ర్యాలీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీల, ఏఎన్ఎం , ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### కౌన్సిల్ సమావేశంలో
# రచ్చ రచ్చ
## శాశ్వత నీటి సమస్య పరిష్కారం ఎప్పుడు?
## అధికారులపై మండిపడ్డ కౌన్సిలర్లు
## కౌన్సిల్ కోరం లేకుండానే సమావేశం



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మున్సిపల్ పరిధిలో శాశ్విత నీటి సమస్య పరిష్కారంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని వైస్ చైర్ పర్సన్ వరలక్ష్మి, కౌన్సిలర్లు ఫరూక్, అరవింద్, వరధరాజులు మున్సిపల్ అధికారులపై ధ్వజమెత్తారు. గురువారం చైర్ పర్సన్ వన్నూర్ బీ అధ్యక్షతన కమీషనర్ శ్రీనివాసులు నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశం రచ్చ రచ్చగా కొనసాగింది. ఈ సమావేశానికి కొందరు కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. కౌన్సిల్ ఫోరం లేకుండా కౌన్సిల్ సమావేశం నిర్వహించడం విడ్డూరం. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ మునిసిపాలిటీ లోని గుత్తి గుత్తి ఆర్ యస్ లోని తమ వార్డులలో తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రతి సారి కౌన్సిల్ సమావేశంలో తెలియజేసినప్పటికి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిరించడంపై వారు అందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరణంలో కనీసం తాగునీరు ఇవ్వలేని మేము ఏ ముఖం పేట్టుకోని ప్రజలను ఓట్లు అడగాలని అరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమం కోసం ఏన్నో సంక్షమ పథకాలను ప్రవేశపెట్టిన చివరకు వార్డు లో నీరు అందించలేక పోవడంతో ప్రజలకు మాపై నమ్మకం పోతుందని అన్నారు. వచ్చే నేల కౌన్సిల్ సమావేశానికి శాశ్విత నీటి సమస్య పరిష్కారిసైనే సమావేశానికి హజరవుతామన్నారు. అంతేకా కుండా అజేండాలో ఇష్టానుసారంగా లక్షలు లక్షలు బిల్లుల ప్రతిపదనా లు పెట్టారని వాటిపై వారు ఆధికారులను వివరణలు ఆడిగారు. ప్రస్తుతం ల్యాండ్ ఫోన్ ఆచరణలో లేనప్పటికీ వాటికి బిల్లులు పెట్టడం ఏ విధంగా చూపుతున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రూపవతి, రమణ, నరేష్, సలోషణ అంజలి, శివ, డిఈ ఏఈ మున్సిపల్ ఆధికారులు పాల్గొన్నారు.

# జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం రసాభాస





మొదటి పేజీ తరువాయి

జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమావేశానికి సభ్యులను ఆహ్వానించే కనీస అవగాహన లేకుండా ఉద్యోగాలు ఎలా చేస్తున్నారంటూ ఆవేశం వ్యక్తం చేశారు. గంటల తరబడి సభ్యులు వేచి ఉండాలా అంటూ మండిపడ్డారు. అనంతరం గుడిబండ జడ్పిటిసి సభ్యుడు పోతురాజు ఛాంబర్ లో బైఠాయించి తన నిరసనను వ్యక్తం చేశాడు. సీఈవో డిప్యూటీ సీఈవోలు జడ్పిటిసి లకు కనీస మర్యాదను అందించకుండా అత్యంత దౌర్భాగ్యంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. మంత్రి ఆదేశాల మేరకు తన మండల పరిధిలో అందించిన వర్కుల కు సంబంధించి వర్క్ ఆర్డర్లను అడిగేందుకు వచ్చిన తనను అధికారులు యూస్ లెస్ ఫెలో అంటూ సంభోదించడం ఏంటని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారులకు చెప్పకుండా ఎవరికి తమ గోడు వినిపించాలా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు ఇతర జడ్పిటిసి లో హనుమంతు హనుమన్న తేజస్విని తోపాటు పలువురు జడ్పిటిసిలు ఆయనకు మద్దతు తెలిపి తాము ప్రజల పక్షాన ప్రజలకు అవసరమైన వాటిని అడిగేందుకు వచ్చాన తప్ప తమ కోసం తమ కుటుంబం కోసం రాలేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సమావేశం కొనసాగాలంటే సభ్యులు శాంతించాలని సీఈవో డిప్యూటీ సీఈవోలు ఆదేశించారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న మండలాలలో నీరు నీటి వసతి లేని పరిస్థితి ఉంటే ఎలా మౌనంగా ఉండాలంటూ వారి ముందు మండిపడ్డారు. చేయాల్సిన తటంగమంతా చేసి తమ మీద ఆగ్రహం వ్యక్తం చేయడం సబబు కాదని జడ్పిటిసి సభ్యులు వారిని నిలదీశారు. దీంతో ఆంగ్లం లో సమాధానం చెప్పిన సీఈవో తమకు అర్థం కావడం లేదని ఏమి చేయాలని ప్రశ్నించారు. అనంతరం కూడేరు జడ్పిటిసి ఆమెకు ఆంగ్లంలోనే సమాధానం చెప్పారు. దీంతో సీఈఓ పూర్తిగా మౌనంగా వ్యవహరించారు. తాము అడిగిన వాటికి సమాధానం చెప్పకుండా మౌనంగా ఉంటే ఎలా అంటూ జడ్పిటిసి సభ్యులు కోరారు. ఈ వ్యవహారానికి ప్రధాన కారణం జడ్పిటిసి సభ్యులను అత్యంత క్రూరంగా వ్యవహరించడం లెక్కలేనితనంగా మాట్లాడడం ఏంటని వారు ప్రశ్నించారు. సభ్యులకు మద్దతుగా జెడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ కూడా వారికి పూర్తి మద్దతును తెలిపారు. గౌరవ సభ్యులతో వ్యవహరించాల్సిన తీరు ఇలా కాదని తాము ప్రజాప్రతినిధులమనే కనీస గౌరవం కూడా అందించకపోతే సమావేశాలకు ఎలా హాజరవుతారని ఆమె మండిపడ్డారు. సభ్యులు ఎంత అడిగినా సీఈవో డిప్యూటీ సీఈఓ ల నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. మీరు చెప్పే విషయాలు తనకు అర్థం కావడం లేదని మీకు అవసరం ఉంటే సీఈఓ కు మీరే ట్రాన్స్లేట్ చేయాలంటూ డిప్యూటీ సీఈవో నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెప్పడంతో అది తమ పని కాదని ఇలాంటివారు ఎందుకు వచ్చారు అంటూ సభ్యులు ప్రశ్నించారు. తెలుగు అర్థం అయిన అర్థం కాకుండా నటించే వారికి తమ సమాధానం చెప్పే పరిస్థితి లేదంటూ వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఈవో ఇష్టానుసారంగా మాట్లాడితే సబబు కాదని హెచ్చరించారు. అనంతరం జడ్పీ డిప్యూటీ సీఈవో లలితా బాయ్ మాట్లాడుతూ అధికారులను చెప్పుతో కొట్టేలా వ్యవహరిస్తున్నారని వ్యవహారాన్ని మొత్తం తప్పుదోవ పట్టించేందుకు ఆమె వ్యవహరించారు. తాము అత్యంత గౌరవంగా తామంతా ఒక కుటుంబ సభ్యులుగా ఉన్నామనే ఉద్దేశంతో అత్యంత కీలకంగా మౌనంగా ఉన్నామని అధికారుల తీరుతో దిక్కుతోచని పరిస్థితి నెలకొందని వారు వాపోయారు. తాము ఏ రోజు ఏ అధికారిని కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడలేదని ఎంతో గౌరవంగా వ్యవహరించామంటూ సమాధానం చెప్పిన రెండు గంటల వరకు ఈ వ్యవహారం అత్యంత గరం గరం గ సాగింది. జిల్లా కలెక్టర్ ఇక్కడికి వచ్చి సభ్యులకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తన యాక్షన్ తో డిప్యూటీ సీఈవో కళ్ళు తిరిగి పడిపోయి ఆసుపత్రిలో చేరారు.



## జన సందోహంతో సురేంద్రబాబు కళ్యాణదుర్గం రాక

మొదటి పేజీ తరువాయి

అనంతరం కళ్యాణదుర్గం సమీపంలోని గ్రామాలలో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. కార్యకర్తలు ఆయన అభిమానుల హుషారు కేరింతలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆయా ప్రాంతాలలో ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ అన్నా బాగున్నావా అక్క బాగున్నావా అంటూ ఆయన పలకరించిన తీరుతో కళ్యాణదుర్గంలో ప్రత్యేకతను చాటుకున్నారు. తాను కళ్యాణదుర్గానికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ చేస్తానంటూ ప్రజలకు హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజలు తనను ఆదరించాలని కోరారు. ఏ కష్టం వచ్చినా తాను ఎప్పుడూ కళ్యాణ దుర్గంలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తాను రాజకీయాల్లో ప్రవేశించానని వారు తనపై ఉంచిన నమ్మకంతో ప్రజలలో తన ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటానని తెలియజేశారు. భారీ జన సందోహం మధ్య కళ్యాణదుర్గంకు చేరుకున్న ఆయనకు అపూర్వస్వాగతం లభించింది.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ఎస్ కె యు కాప్స్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1 ప్రతేక శిభిరం గురువారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. సత్య సౌమ్య వాలంటిర్ల కు బిరుదులు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి. భరత్, ఎస్ కె యుకాప్స్ పిన్సిపల్ జి.సోమశేఖర్, జీవన్, మారుతీ, ప్రముఖ సైకాలజిస్ట్ బాలాజీ తదితరులు హాజరయ్యారు. వాలంటిర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.

## డివైడర్ను ఢీకొని యువకుడు మృతి



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం గాద్రల్ల పల్లి వద్ద జాతీయ రహదారిపై బాసూ అనే యువకుడు డివైడర్ను ఢీకొని మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పూర్తి వివరాలు ఇలా. చిలమత్తూరు మండలం కోడూరు వాసి బాసూ అనే పేరు గల వ్యక్తి చిలమత్తూరు మండలం గాద్రల్ల పల్లి వద్ద జాతీయ రహదారిపై డివైడర్ను ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శాస్త్రీయ విజ్ఞానంతోనే మానవ అభివృద్ధి సాధ్యం
### - రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మానవ అభివృద్ధి అనేది శాస్త్రీయ విజ్ఞానంతోనే సాధ్యమవుతుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని నవోదయ కాలనీలోగల గిరిజన గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ కె.పార్వతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందినంత కాలం మానవ అభివృద్ధి జరుగుతూనే ఉంటుందని ఇప్పటినుంచి మీరు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.సమాజంలోని ప్రజలను చైతన్యవంతులుగా చేయాలంటే శాస్త్రీయ విజ్ఞానంపై ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని కానీ నేటి ప్రభుత్వాలు శాస్త్రీయవిజ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ఆ శాస్త్రీయ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా బాధాకరమని జన విజ్ఞాన వేదిక నగర గౌరవ అధ్యక్షురాలు డా!!పి.ప్రసూన అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు, నాయకులు గాంగేనాయక్, విజయలక్ష్మి, రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, తిప్పేస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ముద్దాయిలకు జైలు శిక్ష విధించిన కోర్టు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని ఎర్రవంకపల్లి గ్రామ సమీపంలోని 2022 మే 15వ తేదీన అదే గ్రామానికి చెందిన పశువుల మేత కోసం గడ్డినికొస్తున్న మైనర్ బాలికపై అత్యాచారయత్నం ప్రయత్నించిన కర్ణాటక రాష్ట్రం మిగి చెందిన సెల్వరాజ్, కుల్లా యప్పన్ లకు కోర్టు జైలు శిక్ష విధించినట్లు నల్లమాడ సీఐ రాజేంద్రనాథ్ తెలిపారు. గతంలో నింది తులపై అప్పటి ఎస్సై వలి భాష పాక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నేరం రుజువు కావడంతో గురువారం పదేళ్లు జైలు శిక్ష రూ.2000 జరిమానా విధించ దంతోపాటు రెండు లక్షల పరిహారం ప్రభు త్వం చెల్లించాలని కోర్టు తీర్పు వెలవరిం చినట్లు సిఐ తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాపోరు



మడకశిర మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ చేపట్టిన ప్రజా పోరులో భాగంగా బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లడానికి ప్రనుకున్నారు.అందులో భాగంగాగురువారంమడకశిర పట్టణం ,గ్రామీణ ప్రాంతాలైన ఆముదాలగుంది , చందచర్ల , ఆర్ అనంతపురం , మెలవాయి ల లో ప్రజా పోరు కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు చేపట్టారు. పంచాయతీలను సందర్శించి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ అమలుకాని సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసారు. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు జల్జీవన్ మిషన్ గరీబ్ అన్న కళ్యాణ యోజన స్వచ్ఛ భారత్ మిషన్ తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు తీరులో వైఫల్యాలను ప్రజలకు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం, అసెంబ్లీ కన్వీనర్ హనుమంత రాయప్ప, రూరల్ మండల అధ్యక్షుడు రామ్‌దాస్ రావు, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు ఆనంద నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమేష్ , రోళ్ళ మండల అధ్యక్షుడు బద్రి నాయక్ , సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తకు ఆర్థికసాయం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండలం చెన్నంపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్త బోయ ఆది నారాయణను శింగనమల నియోజకవర్గ ద్విసభ్యకమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి,జిల్లా టీడీపీ సీనియర్ మాజీజడ్పీటీసీ కాటప్పగారి రామలింగారెడ్డి గురువారం పరామర్శించి రూ. 15000 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగురైతుజిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున రెడ్డి , సర్పంచ్ మల్లికార్జున, కుళ్ళాయి రెడ్డి,అంజి, రామాంజినేయులు, వెంకటప్ప, మారుతీ, ఈశ్వరయ్య జయరాం, రాము, రాము పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థిక సాయం..



కదిరి టౌన్ , మేజర్ న్యూస్ : నల్లచెరువు మండలం లోని దేవరింటిపల్లికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న షఫీ హజరత్ కు రూ. 10వేలు,రహీమ్ కి రూ.10వేలు, ఇమామ్ సాబ్ కు రూ. 5వేలు చొప్పున కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ఆర్థిక సాయం అంద జేశారు. ఈ కార్యక్రమం లో వైసిపి సిఇసి సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, రవికుమార్ రెడ్డి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి సాయి సన్నిధిలో వేళలు మార్పులు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : వేసవికాలం ప్రారంభం కావడంతో శ్రీ సత్యసాయి సన్నిధి ప్రశాంతి మందిరంలో ప్రతినిత్యం జరిగే కార్యక్రమాల్లో స్వల్ప మార్పులు చేసినట్లు సత్య సాయి ట్రస్టు వర్గాలు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 1నుండి ప్రతిరోజు సాయంత్రం 5 నుండి 5-45 వరకు వేద పఠనం 5-45 నుండి 6-30 వరకు భజన కార్యక్రమం. అనంతరం మహా సమాధి దర్శనం. అదేవిధంగా ప్రతిరోజు ఉదయం జరిగే కార్యక్రమాలు యధావిధిగా 8 గంటల నుండి 9-30 వరకు వేద పఠనం, భజన కార్యక్రమం, యధావిధిగా మహా సమాధి దర్శనం ఉంటుందని తెలిపారు. వేసవికాలం ముగిసే వరకు కార్యక్రమాలు పై విధంగా కొనసాగనున్నాయి.



# జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- మహిళా పాడి రైతులకు విస్తృతస్థాయిలో రుణాలు అందించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండలంలోని వడ్డిపల్లి, పంపనూరు తాండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఏఎంసియులలో జగనన్న పాలవెల్లువ కింద చేపడుతున్న పాలసేకరణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ కింద పాలసేకరణ ద్వారా కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో మహిళా పాడి రైతులకు వివరించాలన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఏఎంసియులలో అమూల్ సంస్థకు పాలుపోయడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి క్షేత్రస్థాయిలో అందరు పాల ఉత్పత్తిదారులకు వివరించాలని, ఇందులో ప్రమోటర్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రైవేట్ డెయిరీలకు పాలు పోయడం ద్వారా లీటర్ కి ఎంత ఆదాయం వచ్చింది, అమూల్ కు పాలుపోయడం ఎంత ఆదాయం, లాభం వచ్చింది అనే తేడాను పూర్తిగా అర్థమయ్యేలా వివరించాలన్నారు. మార్చి ఒకటవ తేదీన చాలా కీలకమైన రోజని, అన్ని ఏఎంసియులకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పాల సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల ఉత్పత్తిదారులతో మాట్లాడి ఎలాంటి బలవంతం లేకుండా ఏ విధంగా లాభం వస్తుంది అనేది తెలిపి పాలుపోసేలా చూడాలన్నారు. ప్రైవేట్ సంస్థ కన్నా అమూల్ కు పాలుపోయడం ద్వారా అధికంగా ఎంత ఆదాయం వస్తుంది అనేది తెలపాల న్నారు.

**విస్తృతస్థాయిలో రుణాలు అందించాలి**

జగనన్న పాలవెల్లువ కింద మహిళా పాడి రైతులకు విస్తృతస్థాయిలో రుణాలు అందించాలన్నారు. పశువులు కొనుగోలు చేసేందుకు రుణాలను అందించాలని, ఈ విషయమై సమావేశం నిర్వహించి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఏఎంసియులకు పాలుపోస్తున్న మహిళా పాడి రైతులు వారి తోటి మహిళా రైతులకు పాలు పోయమని చెప్పాలన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎంతమంది పాడి రైతులు ఉన్నారు, ఎన్ని లీటర్ల పాలు ఏఎంసియులకు పోస్తున్నారు, లీటర్ కు ఎంత ఆదాయం, లాభం వస్తోంది, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అడాప్షన్ అధికారి మరియు డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, రూట్ ఇంచార్జి రమాదేవి, ఎంపీపీ హేమలత, వడ్డీపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, పంపనూరు తాండా సర్పంచి ఎర్రి స్వామి, వెటర్నరీ అధికారులు దిలీప్, తులసీరామ్, ఏపీఎం మదన్ మోహన్, ప్రమోటర్స్ ధనలక్ష్మీ, నాగరత్నమ్మ, ప్రభాకర్, సచివాలయ ఉద్యోగులు, మహిళా పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం దుకాణాలు, ఐరన్ షాపులపై లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** నగరంలోని పలు బియ్యం దుకాణాలు, ఐరన్ షాపులపై లీగల్ మెట్రాలజీ కర్నూలు జోన్ డిప్యూటీ కంట్రోలర్ చల్లా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల అసిస్టెంట్ కంట్రోలర్లు, ఇన్స్పెక్టర్ లు గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక ధరలకు విక్రయిస్తున్న కూల్డ్రింక్, బిస్కట్లు, ఐస్క్రీంలు అమ్ముతున్నందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో ఐరన్ షాపులలో ముద్ర లేని కాటాలు వాడుతున్నందుకు 3 కేసులు , అధిక ధరల కు తినుబండారాలు విక్రయిస్తున్నందుకు 6 కేసులు, ప్యాకెజీ వస్తువులపై తయారీదారుని పూర్తీ చిరునామా, తయారైన నెల మరియు సంవత్సరం , ఎమ్మార్పీ , నియోగదారుడు ఫిర్యాదు చేయుటకు ఉండవలసిన పేరు, చిరునామా, ఫోన్ నెంబరు మరియు ఈ మెయిల్ ఐడి, యూనిట్ సెల్ ప్రైస్ తదితర చట్టపరమైన వివరాలు ముద్రించని దుకాణాలపై 3 కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 12 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో లీగల్ మెట్రాలజీ అధికారులు పి . సుధాకర్, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ , అనంతపురం, యం . శ్రీరాముడు, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ, కర్నూలు,.వై. జి. శంకర్, ఇన్స్పెక్టర్ , లీగల్ మెట్రాలజీ , గుంతకల్లు, ఎం. మహమ్మద్ గౌస్, ఇన్స్పెక్టర్ , లీగల్ మెట్రాలజీ , అనంతపురం, పి . అనిత, ఇన్స్పెక్టర్ , లీగల్ మెట్రాలజీ , నంద్యాల , పివీఎం పరమేశ్వర కుమార్, ఇన్స్పెక్టర్ , లీగల్ మెట్రాలజీ , కర్నూలు, వరప్రసాద్, ఇన్స్పెక్టర్ , లీగల్ మెట్రాలజీ , ఆదోని, కె. యస్. ఖాజా హుసేన్, ఇన్స్పెక్టర్ , లీగల్ మెట్రాలజీ , డోన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులో అన్యాయం

**- నాలుగేళ్లల్లో ఎస్సీ,ఎస్సీ,బీసీ,మైనారిటి కార్పొరేషన్లు నిర్వీర్యం**
**- ప్రజాచైతన్య సభలో పీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సి.శ్రీరాములు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కరవు ప్రాంతమైన రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న సాగు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయడంలో వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ప్రజారక్షణ సమితి (పీఆర్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు సి.శ్రీరాములు విమర్శించారు. గురువారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో ప్రజా చైతన్య సభ పీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత స్థానిక సప్తగిరి సర్కిల్ నుండి ర్యాలీగా టవర్‌క్లాక్ మీదుగా ఆర్ట్స్ డ్రామా హాలుకు చేరుకున్నారు. ఈ సభలో శ్రీరాములు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు హామీ ఇచ్చిన వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేయలేదని, పేరూరు డ్యామ్ కాలువ పనులు, బైరవాణితిప్ప ప్రాజెక్టు, పిల్ల కాలువ పనులు చేపట్టి ఒక తట్టెడు మన్ను తీసివేయకపోవడం నేటి పాలకులు సిగ్గుపడాలన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినప్పటికి ఒక్కొ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో కార్పొరేషన్లు నిర్వీర్యమయ్యాయన్నారు. నిత్యవసర ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజలపై ప్రభుత్వాలు భారాలు మోపాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ భూములు, రజకుల దోభిఖానాలు స్థలాలను అధికార పార్టీ అనుచరులు కబ్జాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలప్పుడు మాత్రం రాజకీయ పార్టీలను ఎస్సీ జాబితాలనూ, వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. హామీలను నిలబెట్టుకోలేని వైసీపీ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ప్రజల ఓట్లను ఎలా అడుగుతుందని ప్రశ్నించారు.ఈ సభలో ఎస్సీ జనసంఘం అధ్యక్షులు డా.దాసగాని కుళ్లాయప్ప, భారత వడ్డెర ఐక్యఎస్టీ సాధన సమితి అధ్యక్షులు డా.కుళ్లాయప్ప, ఏపీ పూసల సంఘం హనుమంతు, మధు, బేడ బుడగ జంగం సంఘం జిల్లా అధ్యక్షులు అంజి, రజక ప్రజా సేవా సమితి అధ్యక్షులు కసాపురం ఆంజినేయులు, ఏపీ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రిష్ణమూర్తి, చేతివృత్తిదారుల సంఘం నాయకులు లింగమయ్య, ఓబిలేసు, పీహెచ్‌పీఎస్ మాదవ,పీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు షరీఫా, అనసూయమ్మ, ఐఎంఎం బాషా, వడ్డే యువజన సంఘం నాయకులు వడ్డె వెంకటేష్‌లతో పాటు వందలాది ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

**- పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన**
**-తొలిరోజు శివాలయంలో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు**
**-తెలుగు మహిళలతో కలిసి ఇంటింటా ప్రచారం**
**-ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ టీడీపీ జెండా ఎగురవేస్తారు.**
**-పరిటాల జ్ఞాన**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన తెలిపారు. ఆమె గురువారం నుంచి ప్రచార పర్వంలోకి అడుగుపెట్టింది. తన భర్త తరపున ప్రచారం చేసేందుకు జ్ఞాన పక్కా ప్రణాళికతో ధర్మవరంలో ముందుకు సాగుతోంది. గురువారం 7వ వార్డులో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీడీపీ మహిళా నేతలు, కార్యకర్తలతో కలిసి పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. మహిళలు మంగళహారతులతో జ్ఞానకు ఘన స్వాగతం పలికారు. టీడీపీ ప్రవేశపెట్టిన బాబు సూపర్ 6 పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటా తిరిగారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మహిళల్ని కలుసుకుని సూపర్ 6 పథకాలను వివరించారు. మరోవైపు ధర్మవరంలో చేనేతలను ఆదుకునేందుకు పరిటాల శ్రీరామ్ ఒక ప్రణాళిక రూపొందించారని చెప్పారు. మహిళలకు ఉపాధి కల్పించే విధంగా స్టిచ్చింగ్ యూనిట్స్ ను ధర్మవరం తీసుకొస్తారని జ్ఞాన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పరిటాల శ్రీరామ్ ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేస్తారని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని పరిటాల జ్ఞాన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాళ్లు బీబీ, కత్తుల సునీత, స్వర్ణలత, మున్నీ, తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం సభతో దద్దరిల్లిన తాడేపల్లి ప్యాలెస్

**-వైఎస్సార్‌సీపీ దొంగలకు వ్యతిరేకంగా తెలుగుదేశం, జనసేన పోరాటం**
**-పెనుకొండ తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సవితమ్మ మాట్లాడుతూ నిన్న తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ జనసేన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని, రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి ఏపీకి ఎంతో కీలకం అన్నారు. టీడీపీ, జనసేన చేతులు కలిపింది మా వ్యక్తిగత ప్రయోజనాల కోసమో, అధికారం కోసమో కాదని, 5కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపామన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైకాపా ఎమ్మెల్సీ అనంత్‌బాబు హత్య చేసి ఆ మృతదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ. 5లతో భోజనం పెడితే జగన్ రెడ్డి వాటిని మూయించారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగినందుకు దళిత వైద్యుడు సుధాకర్‌ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారు. వైఎస్సార్సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడు. ఇవన్నీ జగన్ రెడ్డి పెత్తందారు పోకడలకు నిదర్శనం. వై నాట్ 175 అంటున్నాడు జగన్ రెడ్డి ఆయనకు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నాం, ఆయన ఏం సాధించారని ప్రశ్నిస్తున్నామన్నారు. జాబ్ క్యాలెండర్ ఎక్కడ, డీఎస్సీ ఎక్కడ, ఉచిత ఇసుక ఎక్కడ, వైనాట్ పులివెందుల పులివెందులలో జగన్ రెడ్డికి ఓటమి తప్పదు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6ని ప్రవేశపెట్టామని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు దగ్గర ఉందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి కుమార్, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి నా వంతు కృషి చేస్తా..

**- నూతన మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ అభివృద్ధికి తన వంతుగా తప్పకుండా కృషి చేసి అభివృద్ధికి బాట వేస్తానని నూతన పురపాలక కమిషనర్ రామకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం కౌన్సిలర్లతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని పలు సమస్యలను కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు. పట్టణంలో వీధి దీపాలు లేకుండా ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి కౌన్సిల్ కు ఈ సమస్యను తెచ్చినా కూడా పరిష్కారం కావటం లేదని కౌన్సిలర్లు తెలిపారు. స్పందించిన చైర్మన్ ప్రతి సచివాలయానికి 10 ట్యూబ్ లైట్లు ఇస్తామని అవసరమైన వారు ఆ ట్యూబ్ లైట్లు వాడుకోవాలని తెలిపారు. అదేవిధంగా వార్డుల్లో కాలువలు శుభ్రత తూతూ మంత్రంగా జరుగుతోందని, పూర్తి దశలో జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని, అప్పుడే మాకు ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని కౌన్సిలర్లు తెలిపారు. తొలుత నూతనంగా బదిలీ అయి వచ్చిన మున్సిపల్ కమిషనర్ రాంకుమార్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులకు వారు పరిచయాన్ని చేసుకున్నారు. పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు తమ సహాయ సహకారాలు అందించాలని, తద్వారా తాను వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులను పనుల సమస్యలను పరిష్కరించుటలో నిరంతరం శ్రమ చేసేందుకు పాటుపడతారని తెలిపారు. అదేవిధంగా బరెట్ గ్రౌండ్లో ఇప్పటికే కొరతగా ఉందని, ఈ సమావేశంలోనైనా ఓ నిర్ణయం తీసుకొని స్థలాన్ని వేగవంతంగా కేటాయించాలని తెలిపారు. పట్టణాలలో ఉన్న సమస్యలను కౌన్సిలర్లుగా తాము అధికారుల దృష్టికి తెస్తున్న కూడా పరిష్కారం కావడం లేదని, సీరియస్ గా సమస్యలను పరిష్కరించుటలో అధికారులు మరింత చొరవ చూపాలని కౌన్సి లర్లు చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చా రు. అదేవిధంగా ప్రస్తుతం ఎండాకాలం ఉన్నందున వార్డుల్లో నీటి కొరత లేకుండా చేయాలని, విద్యుత్ సమస్యల పట్ల నీటికి అంత˘రాయం కాకూడదని తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉన్నాయెడల కమిషనర్ గా నా దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించే దిశలో తాను ఎల్లప్పుడూ ఉంటానని కమిషనర్ తెలిపారు. తదుపరి అజెండాలోని 32 అంశాలపై కౌన్సిలర్లు తమ ఆమోదాన్ని తెలిపారు. ప్రతి వార్డులోనూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేసుకునే పద్ధతికి వార్డు కౌన్సిలర్లు తమ సహాయ సహకారాలు అందించి, వచ్చే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు నమోదు ఉండేలా చూడాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారి నియమ నిబంధనలు అందరూ పాటించేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ సత్యనారాయణ, డిఇలు ప్రకాష్, వీరేష్, ఏఈలు కళావతి, ప్రతాప్, టిపిఆర్ఓ సుబ్బరాయుడు, మెప్మా వెంకటేశులు, డిఈ వన్నూరప్ప, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆరు సంవత్సరాల తరువాత

# ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట

**-ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట నాకు ఆనందాన్ని ఇచ్చింది**
**పెనుకొండ నియోజకవర్గ తెలుగు దేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో గురువారం ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట చేశారు. పెనుకొండ నియోజకవర్గ తేదేపా అభ్యర్థిని సవితమ్మ వితరణ చేసిన ఎన్టీఆర్ విగ్రహంను పెనుకొండ నుండి వాహనంలో సోమందేపల్లికి తీసుకొచ్చారు. గురువారం ఉదయం 11 గంటలకు సవితమ్మ ఆధ్వర్యంలో తేదేపా నాయకులు విగ్రహన్ని దిమ్మెపై ఉంచారు. జోహార్ ఎన్టీఆర్ అంటు నినాదాలు చేయగ, జైహెూ ఎన్టీఆర్, జోహర్ ఎన్టీఆర్ అంటు తేదేపా శ్రేణులు నినాదాలు చేశారు. త్వరలో విగ్రహ ప్రారంభం ఉంటుందని, ముఖ్య అతిథులు ఏవరనేది త్వరలో తెలుపుతామని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర, సురి, శ్రీనివాసులు, రామాంజి, మనోజ్, మద్దిలేటి, మన్సూర్, కిష్టప్ప, అనిల్, మోహన తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వైద్య శిబిరం ఏర్పాటు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని తుంగోడు గ్రామంలో పెనుకొండకు చెందిన బాబా ఫక్రుద్దీన్ సీస్తానీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన దర్గా పీఠాధిపతి కుమారుడు నాజర్ హుసేనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 85మంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, వైద్యులు తౌహీర, బాబా, జాగీర్దర్ జిక్రీయ హుసేనీ, నాయకులు ప్రతాప్ రెడ్డి, సూరి, రసూల్, సైదు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించుట మా లక్ష్యం

**- బాలల సంరక్షణ అధికారి మహేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అనాధలతో పాటు బడి మానేసిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడమే మా లక్ష్యము అని జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, బాలల సంరక్షణ అధికారులు మురళీధర్, నాగలక్ష్మి, సిడిపిఓ లక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఉష పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పట్టణములోని లక్ష్మీ చెన్నకేశవపురం, మహాత్మా గాంధీ కాలనీలలో అధికారులు పర్యటించి, బడి మానేసిన పిల్లలు, భిక్షాటన చేస్తున్న పిల్లలు, వలసలకు వెళుతూ పిల్లలను నిర్లక్ష్యానికి గురి చేస్తున్న వారి కుటుంబ సభ్యులతో సచివాలయంలో సమావేశంలో నిర్వహించారు. తదుపరి అర్హత కలిగిన అమ్మాయిలను గుర్తించి అనంతపురం బాల సదస్సుకు పంపించారు. కుటుంబ ఆర్థిక స్థితిగతులు సరిగ్గా లేని చిన్నారులను తిరిగి పాఠశాలలో చేర్పించేలా చర్యలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఆనందు, వాలంటరీలు, అంగన్వాడి టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవాభివృద్ధికి విజ్ఞాన శాస్త్రం దోహదపడుతుంది

**- పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవాభి వృద్ధికి విజ్ఞాన శాస్త్రం ఎంతగానో దోహదపడుతుందని, దీనికోసం ఎంతోమంది శాస్త్రజ్ఞులు కృషి చేశారని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జేవి సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు, సైన్స్ డే కు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సైన్స్ డే లో విద్యార్థులందరూ వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలను వారు తిలకించారు. అనంతరం ప్రతిభ ఘనపరిచిన ప్రదర్శన వాటికి బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పృధ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనుప్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్‌పికుంట ఎస్సైగా శ్రీధర్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట మండల ఎస్సైగా శ్రీధర్ స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా సికె పల్లి నుండి ఎన్‌పి కుంటకు బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి పగడ్బందీగా చర్యలు చేపడతామని, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్సై తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సై కు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ప్రజాసేవకై రాజకీయంలో అడుగిడడం ఆనందదాయకం

### – టిడిపి అభ్యర్థి సునీల్‌ను సత్కరించిన హిందూపురం వాసులు



మడకశిర మేజర్ న్యూస్ : వైద్య వృత్తి ద్వారా రోగులకు వైద్య సేవలను అందించి సమాజ సేవ చేయాలన్న సంకల్పంతోరాజకీయంలో అరంగేట్రం చేయడం అభినందనీయం అంటూ అభ్యర్థి సునీల్ ను హిందూపురం కు చెందిన పార్టీ శ్రేణులు ప్రశంశలతో ముంచెత్తారు. గురువారం పట్టణంలోని కోట వెంకటేశ్వరాలయం వద్ద వుంటున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందూపురం చెందిన పలువురు పార్టీ శ్రేణులు టిడిపి రంగులలో తయారు చేయించిన ప్రత్యేక గజమాలను అభ్యర్థి సునిల్ మెడలో వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ అత్యున్నత నైతిక విలువలున్న యువ నాయకులు, అత్యున్నతమై వైద్య చదువులు చదువుకున్న మీలాంటి వ్యక్తులకి మడకశిర టిడిపి తరపున ఎమ్మెల్యే టికెట్ ఖరారు కావడం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఆనందదాయకంగా ఉందని ప్రశంశలతో ముంచెత్తారు.

## ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రిజర్వ్ బ్యాంక్ ఆధ్వ ర్యంలో ఆర్థిక అక్షరాస్యత రాత పూర్వక క్విజ్ పోటీని నిర్వహిం చారు. ఈ క్విజ్ పోటీలో 174 మంది విద్యార్థులు 87 బ్యాచ్ లుగా ఏర్పడి క్విజ్ లో పాల్గొన్నారు. డిజిటల్ బ్యాంకింగ్, బ్యాంకు లావాదేవీలు, సైబర్ నేరాలపై అవగాహనతో కూడిన ప్రశ్నలు ఫజిల్ క్విజ్ లో అడగడం జరిగిం ది. ఆర్.బి.ఐ 2016 నుండి ప్రతి సంవ్స రము ఆర్థిక అక్షరా స్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ మధు సూదన్, ఆర్థిక అక్షరా స్యత కౌన్సిలర్లు వీర, నాగప్ప, శంకర, ముని రాజు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత చేతుల మీదుగా అందించారు. మొదటి 4000, రెండవ 3000 మూడవ 2000, నాలు గు, ఐదు స్థానాల్లో వచ్చిన విద్యార్థుల కు ప్రోత్సాహ బహుమతుల క్రింద వెయ్యి రూపాయలు అంద జేయడం జరిగింది. లికిత పూర్వక క్విజ్ పోటీలకు న్యాయ నిపు ణులు గా కె.సుందర మోహన్ రెడ్డి ,డాక్టర్. సి. ఆదినారాయణ రఘునాథ రెడ్డి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు డాక్టర్ శంకర, సుబ్రహ్మణ్యం, సుధాకర పాల్గొన్నారు.

## ఫ్లోరోసిస్ బాధితులకు చేతి కర్రలు పంపిణీ

**అమడగూరు, మేజర్ న్యూస్ :**జాతీయ ఫ్లోరోసిస్ నివారణ, నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గురువారం అమడ గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిణి అపర్ణ ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ భాదితులకు చేతి కర్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని అపర్ణ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ ప్రభావిత ప్రాంతమైన అమడ గూరు మండలానికి బాధితులకు కొరకు సరఫరా చేయబడిన చేతి కర్రలను 90 మందికి పంపిణీ చేశా మన్నారు. ఫ్లోరోసిస్ నివారణకు ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే మంచినీరు, సమతుల ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. అందరికీ ఫ్లోరోసిస్, వలన కలిగే దుష్ప్రభావాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమములో పి. హెచ్. ఎన్. సూర్యకుమారి, సూప ర్వైజర్ నాగమ్మ, సిబ్బంది కార్తీక్ రెడ్డి, రాముా నాయక్, ఏ యన్. ఎమ్ లు, ఎమ్ యల్. హెచ్. పి లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సైన్స్ ప్రాధాన్యత తెలియజేయడానికి సైన్స్ డే : హెచ్‌ఎం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ప్రజల ప్రస్తుత, భవి ష్యత్ అవసరాలు తీర్చే అన్ని రంగాలలో శాస్త్ర సాంకేతిక రంగం ప్రముఖ పాత్ర వహిస్తోందని, దైనందిన జీవితాల్లో శాసన విజ్ఞాన ప్రాముఖ్యత గురించి అవగాహన, అనురక్తి చార్లలో కల్పించడానికి ప్రతి ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యనమలవారిపల్లి ప్రభుత్వ ప్రాథమికో న్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈస్టర్ రాణి పేర్కొన్నారు. సైన్స్ డే సంద ర్భంగా స్థానిక పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురు నీ ఆకర్షించింది. విద్యార్థులు సుమారు 14 నమూనాలను ప్రదర్శించి వాటి వివరాలను ఆహుతులకు వివరించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీ లలో విజేతలుగా నిలి చిన పూజితకు మొద టి బహుమతి, జ్యోతికి రెండవ బహుమతి, వెంకట్ కు మూడో బహుమతి అంద జేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ సైన్స్ లేని మన దైనిందిన జీవితాన్ని ఊహించలేమన్నారు. అన్ని రంగాలకును సైన్సు శాసిస్తోంది అన్నారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండి సైన్స్ ఆవశ్య కతను ప్రాముఖ్యతను గుర్తించి వాటిపై అభ్యాసన చేపట్టి ఆ రంగంలో నిష్ణాతులుగా నిలవాలని కోరారు. సైన్స్ ప్రాముఖ్యత ప్రాధాన్యతను విద్యా ర్థులతో పాటు ప్రజలు కు అవగాహన కల్పించడానికి ప్రతిఏటా



ఈ కార్యక్రమం ప్రభుత్వం చేపడుతోందన్నారు. శాస్త్ర సాంకేతిక భౌతిక శాస్త్రంలో సర్ సివి రామన్ చేసిన విశేష మైన కృషిని, ఆయన ప్రపంచానికి అందించి న రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతాలను గుర్తించిన ప్రభుత్వం ఆయన రామన్ ఎఫెక్ట్ ప్రపం చానికి చాటిన ఫిబ్రవరి 28 ని దేశవ్యాప్తంగా సైన్స్ దేగా ప్రకటిం చిందన్నారు. ఈ కార్య క్రమంలో సైన్స్ టీచర్ మోహియుద్దీన్ సాలెహా, ఉపాధ్యా యులు విధుర రెడ్డి, శేఖర్, భాగ్య,లక్ష్మి, వీణ, అంజి నాయక్, సీఆర్పీ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం చూపండి..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్క రించాలని, ఇనగ లూరు ఎస్సీ కాలనీ వాసులు గురువారం



అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక ఆర్డిటి పాఠశాలలో పౌర హక్కుల దినో త్సవం కార్యక్ర మంలో అధికారుల దృష్టికి తాగునీటి సమస్యను తెచ్చారు. అదేవిధంగా తమ కాలనీకి కరెంటు స్తంభాలు కూడా అవ సరం ఉన్నాయని అధి కారులకు తెలిపారు. స్పందించిన ఎంపీడీవో వరలక్ష్మి మాట్లాడు తూ తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఇప్ప టికే తగు చర్యలు తీసుకున్నామని తాగునీటి సమస్య రాకుండా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కరెంటు స్తంభాలకు సంబం ధించి సంబంధిత అధికారులు వాటిని అందజేస్తామన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన సంక్షేమ పథకాలు, ఇతర సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, తహసిల్దార్, ఖాజాభి ఎస్సై వంశీకృష్ణ లో తెలిపారు. ప్రభుత్వం ద్వారా పొందే అన్ని రకాల సంక్షేమ ఫలాలను అందుకో వాలని, ఏవైనా సమ స్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తేవాలని అధికారులు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నాగేంద్ర, విఆర్ఓ రమణ, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ పోలీసు, వీఆర్ఏలు, వాలంటీర్ రవి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు

అగళి మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పి బ్యాడిగెర గ్రామంలోని చెక్ పోస్ట్ వద్ద గురువారం ఎస్సై వీరేష్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల ను త నికి చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు బైకులు, జీపులు, కార్లు, ఆటోలు, బస్సులు, ఐచర్ వాహనం వంటి వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. వాహనాల్లో అక్రమంగా కర్ణాటక మద్యం రవాణ, గంజాయి, ఎలాంటి రసీదులు లేకుండా అధిక మొత్తంలో నగదు రవాణా కాకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వీరేష్, కానిస్టేబుల్ శివన్న, సిబ్బంది నరసింహులు తదితరులు ఉన్నారు.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



అమడగూరు, మేజర్ న్యూస్: చట్టాలపై ప్రజలు అవ గాహన కలిగి ఉండా లని డిప్యూటీ తాసి ల్దార్ వెంకటరెడ్డి పేర్కొ న్నారు. గురువారం మండల పరిధిలోని జెకె పల్లి గ్రామంలో గ్రామస్తులకు పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డి మాట్లా డుతూ భారత రా జ్యాంగం పౌర హక్కులను కల్పించేందుకు ఓ చట్టం తెచ్చిందని ఈ చట్టాన్ని భారతదేశంలోని ప్రతి ఒక పౌరుడు సద్వినియోగం చేసు కోవాలన్నారు. పౌర హక్కులపై ప్రధానంగా గ్రామాలలో పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సుచిం చారు. అవగాహన ఉన్న గ్రామాలు ఆ ప్రాంతం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు పై కూడా పూర్తిగా అవగాహన చేసుకుంటే ఆ గ్రామం అభివృద్ధితోపాటు, ఆర్థికంగా కూడా అభివృద్ధికి దోహదపడ తాయన్నారు. అనం తరం గ్రామస్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిం చారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ ధనుం జయ, ఆర్ ఐ ఈశ్వ రయ్య, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో అన్ని వర్గాల వారు విసిగిపోయారు

### – టిడిపి నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అధికారం కోసం ఎన్ని కల సమయంలో ప్రజ లకు ఇచ్చిన హామీల అమలులో, రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్ ప్రణాళిక రూపొందిం చడం వాటి అమలులో వైకాపా ప్రభుత్వ వైఫల్యానికి, పాలన విధానాలకు ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికలలో ప్రజలు గుణపాఠం నేర్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్ గురు వారం మండల పరిధి లోని మల్లేపల్లి పంచా యతీ మల్లేపల్లి, సిరగా రి పల్లిలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి తో పాటు ప్రజలకు సంక్షే మ పాలన అందాల న్నా రానున్న ఎన్నికల లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలచి అఖండ మెజార్టీ అందించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోరు కునే ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అన్ని వర్గాల సంక్షేమం అభి వృద్ధి కోసం జనసేన తెలుగుదేశం పార్టీలు కట్టుబడి ఉన్నాయని, వీటికోసం అప్పాలు విప్లవాత్మక పథకాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు, సూపర్ సిక్స్ పథకం ద్వారా ప్రజలకందే ప్రయోజ నాలను ఇంటింటా తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో సిరగారి పల్లి రవి, ఐ టీడీపీ రాజు, నారాయణరెడ్డి, ఆనంద్, మహబూబ్ పీరా, సూర్య శేఖర రాజు, చికెన్ తిరు పాలు, తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116






# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ఏపీ జట్టు సత్తా

## - ఏపీ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సీఈవో వెంకటేశులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 25 వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన 25 రాష్ట్రాలు పాల్గొన్న ఈ జాతీయ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించిందని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీ.ఈ.వో వెంకటేశులు తెలియజేశారు. గత మూడు సంవత్సరాలుగా జాతీయ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో గత రెండు సంవత్సరాలలో ప్రథమ స్థానం ఈసారి తృతీయ స్థానం సాధించిందని సాఫ్ట్బాల్ క్రీడ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని సాఫ్ట్బాల్ క్రీడలో విశేషంగా రాణిస్తున్న ఉత్తరాది రాష్ట్రాలకు దీటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారిసరసన నిలబడి విజయాలు సాధిస్తున్నదని ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణం అని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు జాతీయ సాఫ్ట్బాల్ అసోసియేషన్ వారి సహకారంతో ఈ విజయాలు సాధిస్తున్నామని ఆర్.డి. టి సహకారం కూడా మరువలేనిదని ఈ సందర్భంగా కొన్ని ఆడారు. బహుమతి ప్రధానోత్సవములో పాల్గొన్న జాతీయ సాఫ్ట్బాల్ సీఈవో శ్రీ ప్రవీణ్ అనూకర్, అధ్యక్షులు ఎల్ ఆర్ మౌర్య, ట్రెజరర్ శ్రీకాంత్ తోరాట్ వీరి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు కు కప్ తో పాటు మెడల్ ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పురుషుల జట్టు కోచ్ లు మహేష్ సింహాద్రి బద్రి సాయి ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం..

## - కార్యకర్తల సమా వేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

నంబులపూలకుంట మేజర్ న్యూస్ : మార్చి మూడవ తేదీన వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చే యనున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేద్దా మని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కార్యకర్తలకు సూచించారు. గురువారం సాయంత్రం ఎన్.పి కుంట మండల కేంద్రంలోని శివాలయం వద్ద గల కమ్యూనిటీ భవనంలో ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంతో పాటు కదిరి నియో జకవర్గంలోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయాలు ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలోని నాయకులందరూ కార్యక్రమం విజయవంతం చేయడానికి అవస రమైన అన్ని సదుపా యాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు ఈ కార్యక్రమానికి హాజ రయ్యేలా చూడాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సాదత్ అలీ ఖాన్, ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, స్థానిక సర్పంచ్ అంజినమ్మ, పార్టీ సీనియర్ నాయకులు ఆవుల బాలకృష్ణ నాయుడు ,సింగిల్ విండో అధ్యక్షుడు



జగదీశ్వర్ రెడ్డి , వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంపిటిసి సభ్యులు తిమ్మారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆదినారా యణరెడ్డి, ఉపస ర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, సర్పంచులు విష్ణు మూర్తి, వాటర్ షెడ్ చైర్మన్లు ఓబులరెడ్డి, క్రిష్ణారెడ్డి, మాజీ మండల కన్వీనర్ బాబఫక్రుద్దీన్, బిసి సెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి సోమిరెడ్డి, , నాయకులు తిరుమలనాయుడు, బులెట్ బాబా, శ్రీరాములు, హరిహరప్రసాద్రెడ్డి, సత్యనారాయణరాజు, రఘు, కేశవ, భాస్కర్, రామచంద్ర, అనిల్ నాయుడు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారి తనిఖీల్లో భాగంగా గురువారం రాత్రి ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. సిసి టీవీలు పనిచేస్తున్నాయా అంటూ జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట బందోబస్తు నిత్యం కొనసాగాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ జి.వెంకటేష్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శ్యాముల్, పాల్గొన్నారు.

# గిరిజన తండాలలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:**

జిల్లాలోని వివిధ గిరిజన తండాలలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బంజారా సేవా సంఘం నేతలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి లో గిరిజన సంక్షేమ అధికారి వివిధ మండలాలలో పర్యటించి వారికి అవసరం అయిన మౌలిక వసతుల ను గుర్తించి, వారి సంక్షేమ అభివృద్ధికి సంబంధిత శాఖ అధికారుల అనుమతితో కార్యాచరణ ప్రణాళి కలు తయారుచేయాలని ఆదేశించారు. జిల్లాలో గిరిజన తండాలలో నివసిస్తున్న ఎస్టి కుటుంబాలకు సురక్షితమైన తాగునీరు అందించాలని, అలాగే జేజేయం కింద పనులు పూర్తి చేసి అందరికీ కుళాయి కనెక్షన్లు త్వరితగతిన ఏర్పాటు చేయించాలని అధికారులను ఆదేశించారు. చంద్ర నాయక్ తండ, మడుగుతాండ, గొల్లపల్లి తాండ, నాగినేని చెరువు తాండ, నల్లగుట్ట తండా, పిడబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా త్రాగునీటి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గిరిజనుల కాలనీలలో ఎస్టి గ్రాంట్ కింద చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకుని పోయి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిసి రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం ఆదేశించిన జీవో ప్రకారమే బంజరా భవన్ నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి గిరిజనుడుకు సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు.

గిరిజన తండాలలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన తండాలలో జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ లైట్లు అమర్చాలని ఆదేశించారు.

# కల్లూరులో ఘనంగా భద్రకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట..

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో గురువారం ఆశేష భక్తుల నడుమ, వేదమంత్రాలతో శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో నూతనం గా భద్రకాళి అమ్మవారి మూల విరాట్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతో చారిత్రక చరిత్ర గల వీరభద్ర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామి వారు ఒక్కరే కొలవదీరారు అయితే ప్రస్తుతం దాతల సహాయ సహకారాలతో వీరభద్ర స్వామి సతీ సమేతంగా నూతనంగా భద్రకాళి అమ్మవారి మూల విరాట్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వేదమంత్రాలతో గణపతి పూజ, సుబ్రహ్మణ్యం పూజ, గంగపూజ కలశపూజ, నవగ్రహ హెూమాలు, మృత్యుంజయ హెూమాలు పూర్ణాహుతిహెూమాలు నిర్వహించారు. శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మ వారి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చన లు ప్రత్యేక పూజలు నిర్వహించి, వివిధ రకాల పూలంకరణ తో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు, ఈ కార్యక్రమంలో భక్తాదులకు తీర్థ, నైవేద్యాలను, అందజేశారు.



# ప్రకృతిని కాపాడండి.. అది మనల్ని కాపాడుతుంది

**- డాక్టర్ బి సదాశివయ్య.**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రకృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని డాక్టర్ బి. సదాశివయ్య తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రకృతి పరిరక్షణ అనే అంశంపై పట్టణంలోని మున్సిపల్ స్కూల్స్, ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులను ఒకచోట చేర్చి, సేవ్ నేచర్ ఇట్ సేవ్స్ అవర్ ఫ్యూచర్ అనే అంశంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సదాశివయ్య మాట్లాడుతూ పాములలోని విషపూరిత పాములు విషపూరితము కానీ పాములను గురించి వారు ఉపన్యసించడం జరిగిందని తెలిపారు. అలాగే అనంతపురం ఏజీ అనిల్ కుమార్ రెడ్డి మొక్కలు పెంచడం వల్ల వాటి ఉపయోగం నువ్వు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. తదుపరి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరి దేవి గోపాల్ నాయకులు పాల్గొని పిల్లలలో ఉత్సాహం మేల్కొల్పడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. డీసీబీసీ గౌరవ అధ్యక్షులు గోరకాతి పెద్దారెడ్డి మాట్లాడుతూ మనిషికి కావలసిన ఆక్సిజన్ అందించే చెట్లను నాటడం వలన వాటిని సంరక్షించడం వలన కలిగే ఉపయోగాలను తెలపడం జరిగిందని తెలిపారు. డీసీబీసీ సంస్థ అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ పెద్దలు చెప్పిన ప్రతి మాటను విద్యార్థులు తూచా తప్పకుండా పాటించినప్పుడే, తదుపరి విజయము అనుకున్న లక్ష్యము నెరవేరుతుందని తెలిపారు. అనంతరం ఈ సదస్సుకు విచ్చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు బీసీ బీసీ సభ్యులు కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- ఏపీటీఎఫ్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్రారెడ్డి, ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం కనపరు స్తుందని, అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సిపిఎస్ ను రద్దుచేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. జిపిఎస్ లు ప్రవేశపెట్టి ఉపాధ్యాయ ఉద్యో గులను మరోసారి ప్రభుత్వం మోసగించిందని ప్రభుత్వం పై మండిపడ్డారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు కాలం పూర్తి అయినప్పటికీ నేటికీ ఉపాధ్యాయ ఉద్యోగులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పరిష్కరించకపోగా కొత్త సమస్య లను సృష్టిస్తోందని 11వ పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, 30 శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లు తక్షణమే విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి పునరుద్ధించాలని తెలిపారు. టీచర్ల నియామకంలో మళ్లీ ప్రవేశపెట్టిన విధానములు రద్దుచేసి రెగ్యులర్ స్కేల్లో వారిని నియమించాలని డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాల పోరాటాలను సలుపుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బికే ముత్యాలప్ప, బలరాముడు, నాగేశ్వరి రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ నాగభూషణ, మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య, శివానంద, శ్రీనివాసులు, జగదీష్, నరసింహులు, హరిప్రసాద్, పెన్షనర్ల సంఘం నాయకులు చల పతి, హబీబుల్లా, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ, చిన్న మధ్యంతర పరిశ్రమలపై సమీక్ష



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు గురు వారం మధ్యాహ్నం ఎంపిడివో కార్యాలయలో సూక్ష్మ చిన్న మరియు మద్యంతర పరిశ్రమ లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాల అసిస్టెంట్ ఇంజనీర్లులకు ఎంపీడీవో సుబ్బరాజు, పిఆర్ఏ ఈ సుధాకర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బరాజు, పిఆర్ఏ ఈ సుధాకర్, గ్రామ సచివాలయ ఇంజనీర్లు పరశురాం, గోవర్ధన్, బాబు, చంద్రకాంత్, రాజశేఖర్, సూరజ్ బాషా, సరస్వతి, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను
# ప్రభుత్వం పరిష్కరించాలి

**- ఏపీటీఎఫ్ డిమాండ్**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయుల మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, జూలై 2023 నుంచి 12వ పిఆర్సి అమలు చేయాలని, మిగతా పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, జిల్లా పూర్వపు ప్రధాన కార్యదర్శి బి. హనుమప్ప, ఉరవకొండ మండల అధ్యక్షులు డి. పాండురంగ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. తొలుత ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఉరవకొండ జోనల్ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హొదాలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసి తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రెండు డిఎలను మంజూరు చేస్తూ, గత డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత వినతి పత్రాన్ని ఆర్ఐ రామకృష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ విడపనకల్లు మండల ప్రధాన కార్యదర్శి టి. నరసింహులు, ఉరవకొండ పూర్వపు అధ్యక్షులు కె. దాదా ఖలందర్, జిల్లా కౌన్సిలర్ ఎస్. ఇమామ్ సాబ్, ఆదినారాయణ, భూమా రామాంజనేయులు, నరసింహులు, కె. నాగేంద్ర, షేక్ శర్మాస్, ఎస్. కుమైల్ అష్రఫ్, వైబి చౌదరి, రహంతుల్లా, ఎన్జీవో నాయకులు శ్రీనివాసులు, పెన్షనర్ అసోసియేషన్ నాయకులు కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఈఓ ఆర్డీ నాగరాజరావుకు సత్కారం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పదవి విరమణ పొందిన ఈఓ ఆర్డీ నాగరాజు రావును గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మండల అభివృద్ధికి ఆయన అందించిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో డీఎల్పీఓ శివ నారాయణ రెడ్డి, డీఎల్డీఓ శివారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# గాంధీ హరిజన హాస్టల్ పరిరక్షణకు సిద్ధం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గాంధీ హరిజన హాస్టల్ దళితుల సొత్తు అని, హాస్టల్ విలువైన స్థలాన్ని అక్రమార్కులు ఆక్రమించాలన్న చర్యలను సహించేది లేదని, హాస్టల్ పరిరక్షణ కోసం దళితులు ఐక్యంగా కలెక్టరేట్ వేదికగా పోరాటానికి సిద్ధమవుతున్నట్లు హాస్టల్ పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పాల్తూరు ఆనందరాజు, మీనుగా గోపాల్, శంకరయ్య, చంద్రశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక గాంధీ హరిజన హాస్టల్ లో నియోజకవర్గస్థాయి దళిత సమావేశాన్ని నిర్వహించారు. విలువైన హాస్టల్ స్థలాన్ని కొందరు అక్రమార్కులు కబ్జా చేసేందుకు ప్రయత్నించినట్లు గుర్తు చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు స్థలానికి సంబంధించి వివరాలను దాచిపెడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం హరిజన హాస్టల్ పరిరక్షణ కోసం జిల్లా కలెక్టరేట్ వద్ద పోరాటానికి సిద్ధం కావాలని, అందుకు నియోజకవర్గ వ్యాప్తంగా దళితులు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీనుగ రామాంజనేయులు, లాలూ ప్రసాద్, సోమశేఖర్, రాయింపల్లి రాజేష్, వెంకటేష్, సుభాష్, ముష్టూరు రాజేష్, గుర్రం రామాంజనేయులు, కొనకొండ్ల ఆంజనేయులు, హావలిగి నగేష్, చక్రవర్తి, కూడేరు లక్ష్మన్న, అంకే తిప్పేస్వామి, ఉరవకొండ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ బ్యాంకు అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అధికార పార్టీ పెద్దలను అడ్డం పెట్టుకొని టౌన్ బ్యాంక్ మేనేజర్ వేదమూర్తి, పాలకవర్గం రిజర్వ్ బ్యాంకు నిబంధనలు తుంగలోకి తొక్కి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ బ్యాంకును నష్టాల ఊబిలోకి తీసుకొచ్చారని, వెంటనే విచారణ జరిపి వారి అక్రమాలను నెగ్గు తేల్చాలని, చేనేత కార్మికులు మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ముక్కర బాలచంద్ర, నిమ్మల ప్రసాద్ డిమాండ్ చేశారు. బ్యాంకు సిబ్బంది, పాలకవర్గం అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా వారు గురువారం స్థానిక టౌన్ బ్యాంకు వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. చేనేత కార్మికులు మాట్లాడుతూ రుణ చెల్లింపుల్లో రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు వ్యతిరేకంగా బ్యాంకు నిర్వాహకులు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కొందరి విషయంలో పూర్తిస్థాయిలో వడ్డీ మాఫీ చేసి అసలు మాత్రమే చెల్లించుకున్నారని గుర్తు చేశారు. అధికార పార్టీ అండలేని చేనేతల పట్ల వివక్ష చూపుతూ కనీసం వడ్డీ మినహాయింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడు ముక్కర బాలచంద్ర మాట్లాడుతూ ఇంటి మార్టేజ్ కింద గతంలో రూ. 5లక్షల రుణం తీసుకొని, రుణం పొందిన రెండేళ్ల తర్వాత వడ్డీ కింద రూ. 75వేలు చెల్లించినట్లు తెలిపారు. తిరిగి వడ్డీతో కలిపి మొత్తం రుణం కింద రూ. 6.5లక్షలు చెల్లించాలని టౌన్ బ్యాంక్ సిబ్బంది ద్వారా ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. కనీసం రూ. 40వేలు వడ్డీ మినహాయింపు నివ్వాలని కోరినట్లు చెప్పారు. తక్షణం వడ్డీతో కలిపి రుణం చెల్లించాలని అప్పు నోటీసు పంపినట్లు బాధితుడు బాలచంద్ర తెలిపారు. వడ్డీ మినహాయింపు కొందరికి మాత్రమే మినహాయింపు ఎలా ఉంటుందని, రుణ గ్రహీతలు అందరికీ మినహాయింపు ఇవ్వాలని బ్యాంకు యాజమాన్యాన్ని కోరుతున్నట్లు తెలిపారు. బ్యాంకు మేనేజర్ వేదమూర్తి, పాలకవర్గం వడ్డీతో కలిపి అసలు రూ. 6.5లక్షలు చెల్లించాలని వేధిస్తున్నట్లు వాపోయారు. టౌన్ బ్యాంక్ నిర్వాహకులు అవినీతి అక్రమాలను వెలికి తీసి, డిపాజిట్ దారుల సొమ్మును చెల్లించే విధంగా రిజర్వ్ బ్యాంక్ అధికారులు చర్యలు చేపట్టాలని చేనేత కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేలాలు స్వామి, బేల్దారి కృష్ణ పాల్గొన్నారు.

# బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా అంగన్వాడి కార్యకర్త గిరిజ



**కనేకల్, మేజర్ న్యూస్ :** భారతీయ మజ్దూర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కనేకల్ మండలం మీండ్లపల్లి అంగనవాడి కార్యకర్త గిరిజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగనవాడి కార్యకర్తగా పనిచేస్తూ అంగన్వాడి జిల్లా కమిటీ కార్యదర్శిగా పదోన్నత పొంది నేడు బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగాఎన్నుకున్నందుకు బిఎంఎస్ నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ నెల 24, 25 తేదీన విశాఖపట్నంలో జరిగిన బిఎంఎస్ రాష్ట్ర మహాస భలు జాతీయ అధ్యక్షులు హిర్ణ్యయ పాండ్యా ఉపాధ్యక్షులు జగదీశ్వరరావు కార్యదర్శి దొరై రాజు పాల్గొన్నారు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ, అంగన్వాడి, పోస్టల్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, భవన నిర్మాణ మరియు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికుల సమస్యల పరిష్కరించేందుకే ఈ సంఘం ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న నిర్మాణ రంగ కార్మికుల సేస్సు 775 కోట్లు వెంటనే నిర్మాణరంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినందుకు బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి ఏవీఎస్ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామ సచివాలయంలోనే అన్ని రకాల సేవలు

## – సచివాలయ నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి




గాండ్లపెంట, మేజర్ న్యూస్ : మండలం లోని వేపరళ్ల గ్రామ సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి అధి కారం చేపట్టిన తర్వాత ప్రజలకు అవసరమా అన్ని రకాల సేవలను ఒకే చోట అందుబాటు లోకి తీసుకొచ్చారన్నారు. తన సుదీర్ఘ పాదయాత్ర తలో ఏవైతే గుర్తించారో వాటన్ని టిని ప్రజలకు అందు బాటులోకి తీసుకువ చ్చేందుకు గ్రామ సచి వాలయ వ్యవస్థలను దేశంలోనే మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపె ట్టారన్నారు. ప్రభుత్వ పాలనను ప్రజల చెంత కు చేర్చి వాలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అంద జేస్తున్నారన్నా రు. గ్రామ సచి వాల యం రైతు భరోసా, కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లను ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసి ఉత్తమ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసు కువచ్చామన్నారు. ప్రజలకు ఎటువంటి సేవలు కావాలన్న సచివాలయ పరిధి లోని పొందవచ్చు నన్నారు. ఇటువంటి సేవలను గతంలో ఎన్నడూ కూడా ఏ ప్రభుత్వం కూడా అందించలేదన్నారు. నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జగనన్న కు ప్రజలంతా తోడు ఉండాలని తెలియ జేశారు. మంచి ఆహ్లాద కరమైన వాతావర ణంలో మంచి భవనా లను నిర్మించిన కాంట్రా క్టర్ ను అందుకు సేకరించిన ప్రతి ఒక్క రిని కూడా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ ఆర్సిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహించాలి

## – ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు – ఆర్జేడి వై.రాఘవరెడ్డి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మార్చి 18 నుండి 30 వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో విద్యాశాఖ అధికారులు, సీఎస్, డివోలు, హెచ్ఎంలు సమిష్టిగా పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ ఆర్జేడి వై. రాఘవరెడ్డి సూచించారు. గురువారం నగరంలోని ఎస్ఎస్బిఎన్ కళాశాలలోని ఆడిటోరియంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు పదవ తరగతి పరీక్షలపై శిక్షణా కార్యక్రమం జిల్లా పరీక్షల విభాగం కమిషనర్ గోవిందు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జేడి హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఎంపికచేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రాలల్లో ఉదయం 9:30 గంటల నుంచి 12:45 వరకు నిముషాలకు నిర్ణయించిన తేదీలల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి అర్ధంగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరగడానికి చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారుల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. నియమాకం పొందిన రోజు నుండి జవాబు పత్రాలను స్పాట్ వాల్యుయేషన్ కేంద్రానికి, ఇతర మెటిరియల్ను ప్రభుత్వ ఎగ్జామినర్కు పంపేంత వరకు పూర్తి బాధ్యత సీఎస్, డివోలదే బాధ్యత అన్నారు. సీల్డ్ ప్రశ్నపత్రాలు బండిల్స్ నిర్దేశిత సమయంలోనే ఓపెన్ కేంద్రాల్లోన్ ఓపెన్ చేయాలన్నారు. పరీక్ష సమయంలో ప్రశ్నపత్రాలు లీక్ కాకుండా బాధ్యత వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలల్లో వెలుతురు, ఫర్నీచర్,తాగునీరు, మరగుదొడ్లు, మాస్కలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ కచ్చితంగా అమలు చేయాలని, పరీక్షలలో ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటి డిఈవోలు శ్రీనివాసరావు, శ్రీదేవి, డీసీఈబీ గోవిందు, సీఎస్లు, డీవోలు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయాలన్న ఆశయం కలిగిన నాయకుడు కందికుంట

## – వచ్చే ఎన్నికల్లో కందికుంటను గెలిపించండి
## – ఇంటింటా ప్రచార కార్యక్రమంలో కందికుంట యశోదాదేవి

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలన్న ఆశయం తో ముందుకు సాగు తున్న నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్ అని, త్వరలో జరిగే ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యేగా కందికుంట ను గెలిపించాలని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కందికుంట యశోదా దేవి ఓటర్లను అభ్యర్థించారు. ఎన్ని కల ప్రచార కార్యక్ర మంలో భాగంగా గురు వారం 8వ రోజు కదిరి పట్టణంలోని 22వ వార్డులో ఇంటింటా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజలను పలకరిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి కదిరి ఎమ్మె ల్యేగా కందికుంట వెంక టప్రసాద్ ను ఇప్పిం చాలని ఓటర్లను కోరారు. అలాగే టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన హామీలపై కరపత్రాల ను సైతం ఓటర్లకు అందజేస్తూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ హామీల తో ప్రతి కుటుంబం లబ్ధి పొంద డంజరుగు తుందని తెలియజేశారు. కదిరి నియోజకవర్గం లో గత 20 సంవత్సరాలుగా కందికుంట వెంకట ప్రసాద్ రాజకీయాల్లో ఉన్నారని, నియోజక వర్గ ప్రజలకు సూపరి చిత నాయ కుడిగా కందికుంట కొనసాగు తున్నట్లు తెలిపారు. కదిరి ప్రజల సమస్య లు కందికుంటకు తెలిసిన విధంగా మరే నాయకుడికి తెలియ ని, ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత గా ప్రజా సేవ లో ఉంటారని తెలి పారు. మంచి మనసు న్న మంచి ఆశయంతో కందికుంట వెంకట ప్రసాద్ ప్రజల అభి వృద్ధికి పాటుప డతా రని, కందికుం టను ఎమ్మె ల్యేగా గెలిపించు కుందామని ప్రజలకు సూచించారు. కొత్త నాయకులకు చోటు ఇవ్వకుండా కందికుంట వెంకటప్రసాద్ను గెలి పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, సీఎం ఇలియాజ్, కర్నూల్ రిహాన్, సలాంబిడి ఇస్మాయిల్, సులేమాన్, నాసిర్ వలి, చంద్ర శేఖర్, తాజ్మహల్, రొద్దం బషీర్, యునస్, ఖతాబ్, కాటంమనోజ్, ఐ టి డి పి జేఎస్ మన్సూర్, జూనెద్, పవన్, సులేమాన్, అస్లాం భాష ,దాదా పీర్ ఇలియాజ్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, కౌన్సిలర్ సావిత్రమ్మ, గంగ రత్నమ్మ, పీట్ల రవణమ్మ, ఉమాదేవి, సుశీల, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని నాయనకోటకు చెందిన తెలుగుదేశం నాయకులు ఇడగుట్టు ఆంజనే యులు కుమార్తె ఆశా వివాహ వేడుకలో మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలని మాజీ మంత్రి పల్లె తెలియ జేశారు. పల్లె వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజర య్యారు.

# వైసీపీ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెబుతాం

## –ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీలకు గతంలో ఉన్న 28 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి అన్యాయం చేసిందని, వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ఎస్సీలు ఓటు ద్వారా బుద్ది చెబుతామని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప హెచ్చరించారు. గురువారం ఆయన నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్రెడ్డి అంబేద్కర్ విదేశీ విద్య దీవెన పథకాన్ని జగనన్న విదేశీ పథకంగా మార్చి అనేక షరతులు పెట్టడంతో ఎంతో నష్టపోతున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు వచ్చే సబ్సిడి రుణాలు రద్దు చేశారని, దీంతో ఎంతో ఎస్సీ యువకులు స్వయం ఉపాధి లేక కూలీలుగా మారి దుర్భరజీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ రద్దు చేయడంతో ఎస్సీల పిల్లలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను కోల్పోతున్నారన్నారు. భూమిని కొనుగోలు పథకాన్ని రద్దు చేయడంతో భూమిలేని దళితులకు సెంటుభూమిలేక వ్యవసాయ కూలీలుగా మిగిలిపోతున్నారని విమర్శించారు. ఈ పథకాలన్ని రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఎస్సీల సత్తా ఎంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఉదయ్కుమర్, జిల్లా అధికార ప్రతినిధి సంపత్కుమర్, కళ్యాణదుర్గం తాలుకా అధ్యక్షులు హెచ్.లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

# ఎన్నికలకోసం ప్రణాళిక రూపకల్పనలో గోనుగుంట్ల వర్గీయులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలలో ధర్మవరం నియోజక వర్గ శాసనసభ్యునిగా పోటీ చేయనున్న గోను గుంట సూర్యనా రాయణ ఆదేశాల మేరకు మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు గోనుగుంట్ల వర్గీయులు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో పేర్కొన్నారు. మార్చి నెల ఆరంభం నుండి ధర్మవరం ని యోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్ట డం జరుగుతుం దన్నా రు. తాడిమర్రి మండలం నుండి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, అనం తరం ముదిగుబ్బ మండలంలో ఈ కార్యక్రమం చేపట్టను న్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమా నిర్వహణకు అవసరమైన ప్రణాళికలు రూపొం దిస్తున్నామన్నారు. ప్రస్తుత వైకాపాలనలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు, వైకాపా నాయకులు కొనసాగించిన అక్రమా లు దౌర్జన్యాలు ప్రజల కు వివరించడం జరుగుతుందన్నారు. అలాగే ధర్మవరం శాసనసభ్యునిగా గోనుగుంట్ల సూర్య నారాయణ ధర్మారం నియోజకవర్గ అభివృద్ధికి చేసిన పనులు, సంక్షేమ పథకాల పంపిణీ, నియోజకవర్గ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణ ఏర్పాటు చేయడానికి చేపట్టిన చర్యల గురించి వివరించడం జరుగు తుందన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావ డానికి ముందే గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల లో ప్రజలు ఎదుర్కొం టున్న ఇబ్బందులను, సమస్యలను, గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చిస్తామ న్నారు. ఓటర్లు, ప్రజల తో మమేకమై వారి భవిష్యత్తుకు చేపట్ట నున్న కార్యక్రమాల గురించి వివరించడం వంటి వాటితో పాటు ఎన్నికల ప్రచార కార్యక్రమం పై చేపట్టా ల్సిన ప్రణాళిక రూపక ల్పన, తదితరాలపై నాయకులతోనూ ప్రజలతోనూ చర్చించ డం జరుగుతుందని, అలాగే నాయకులు ప్రజల నుండి సలహా లు సూచనలు స్వీక రించి వాటిపై ఒక నివేదిక సిద్ధం చేసి గోల్గుంట్ల సూర్యనా రాయణ దృష్టికి తీసుకొని వెళ్తామన్నా రు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, దేవేంద్ర, లక్ష్మీనారా యణ, సురేష్ రెడ్డి, జయకృష్ణ, బాల భాస్కర్, ద్వారక, చికెన్ తిరుపాలు, తదితరులు పాల్గొ న్నారు.



# సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సిద్ధం

## – కలెక్టరేట్ ఎదుట ధర్నాలో ఉపాధ్యాయ, పెన్షనర్స్ సంఘాల నాయకులు హెచ్చరిక




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలను వైసీపీ ప్రభుత్వం పరిష్కరించకపోతే చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని జిల్లా ఉపాధ్యాయ, పెన్షనర్స్ సంఘం నాయకులు హెచ్చరించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ అధ్యక్షతన గురువారం అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దన్న గౌడ్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు , పెన్షనర్లు కొత్తగా ఉద్యమాలకు, పోరాటాలకు రోడ్లపైకి రావడం లేదు అని...మీ ప్రభుత్వ తీరు మాత్రమే కొత్త, కొత్తగా ఉందని ఎన్నికల ముందు ఓ మాట , ఎన్నికల తరువాత ఓ మాట ... ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఈ ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకుని ...గద్దె దిగేందుకు "సిద్ధం" కావాలని హెచ్చరించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు ఈ సందర్భంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని..ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం 20 ముఖ్యమైన డిమాండ్లతో జేఏసీ పోరాట కార్యక్రమానికి పిలుపునిచ్చి... మొదటి.., రెండవ దశ... కార్యక్రమాలు పూర్తి చేసి చివరగా "చలో విజయవాడ– ఫిబ్రవరి – 27"వ తేదీన జరగాల్సి ఉండగా అర్ధాంతరంగా కార్యక్రమాన్ని వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షనర్ల , కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా రాష్ట్ర సంఘం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం చేయడంలో ఉపాధ్యాయ భాగస్వామ్యం పెంచాలని కోరారు. ప్రభుత్వం ఏ సమస్యను తీర్చకుండా 5ఏళ్లు కాలయాపన చేసి ప్రస్తుతం ఐ ఆర్ లేకుండా నేరుగా కొత్త పి ఆర్ సి ఇస్తామని ఉద్యోగులను దగా చేస్తుందని.. ఇది నమ్మే పరిస్థితిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎవ్వరూ లేమని... తక్షణమే 30% ఐ ఆర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఇతరత్రా సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా పెన్షనర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జయరామప్ప, పెన్షనర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు డి.ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్, ఎన్జీవో నగర అధ్యక్షులు మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, ఓబులేసు, రాష్ట్ర కౌన్సిలర్స్ సర్దార్ వలి, వెంకట రమణ, అంజలీ దేవి, నాయకులు ఈశ్వరయ్య, పూర్ణచంద్ర, తిప్పేస్వామి, శ్రీనివాసులు, రామాంజనేయులు నూర్ మొహమ్మద్ అదవి రాజు హనుమంతు మదన్మోహన్ రామాంజి బాబ్జాన్ అనంతయ్య సుంకప్ప అర్షద్ హుస్సేన్ ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్లు, మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతంచేద్దాం

## – ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ అహ్మద్



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మార్చి 3న వైయ స్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయ నున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేద్దా మని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూ ల్ కార్యకర్తలకు సూ చించారు. గురువారం మండలకేంద్రంలోని వెలుగుకార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశా నికి హాజరైన ఆయన మాట్లాడుతూ వైయ స్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంతో పాటు కదిరి నియోజకవ ర్గం లోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఆయ న చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలోని నాయకులందరూ కార్యక్రమం విజయవం తం చేయడానికి అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పా టు చేయడంతో పాటు ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు ఈ కార్యక్ర మానికి హాజరయ్యేలా చూడాలని వారిని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివా సరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సాదత్ అలీ ఖాన్, ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయచైర్మన్ గోపాల కృష్ణ, మండల కన్వీనర్ బట్టి హైదర్ వలి, జట్పిటిసి అనిత విశ్వనాథ్ రెడ్డి , పాలఏకరి డైరెక్టర్ దశరథ నాయుడు, మైనార్టీ నాయకులు బావాఖాన్, నజీర్, యస్ మొలకలపల్లి సింగల్ విండో ప్రెసి డెంట్ బొమ్మిరెడ్డి హరీ సుధాకర్ రెడ్డి, జిల్లా రైతుసంఘం కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, జె.సి.యస్ కన్వీనర్ సమీవుల్లా, ఆలయకమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసి రమణ, సర్పంచులు హైటెక్ రమణ, యూసుఫ్, జిలాన్, విష్ణు, నాయకులు రమణా రెడ్డి, శేకర్ రెడ్డి, జాషువా నాయక్, ఖాసీం, దోడెప్ప, హనుమంతు రెడ్డి. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 3న వైయస్సార్ ఆసరా పంపిణీ

## – వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

కదిరి, మేజర్ న్యూస్ :రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మార్చి 3న వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ తెలిపారు. గురువారం పట్టణం లోని ఆర్ అండ్ బి బంగ్లాలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయ న మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంతో పాటు కదిరి నియోజ కవర్గం లోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఆయ న చేతుల మీదుగా ప్రారంభించడం జరు గుతుందన్నారు. నాయకులందరూ కార్యక్రమం విజయ వంతం చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుడు ఈ కార్యక్ర మానికి హాజరయ్యేలా చూడాలని వారిని కోరారు. సమావేశంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సాదత్ అలీ ఖాన్, నాయకులు పాల్గొన్నారు



# నైపుణ్యంతోనే మెరుగైన ఉద్యోగ అవకాశాలు

## – ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఏసిఆర్ దివాకర్ రెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారానే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఏసిఅర్ దివాకర్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కళాశాల విద్యా శాఖలో ప్రత్యేక చొరవ తీసుకొని బీటెక్ విద్యార్థులతో సమానంగా డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో పేట ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహిస్తూ పేద విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 20 కంపెనీలు పాల్గొనగా, వివిధ కళాశాల నుంచి 4, 600 మంది జాబ్ మేళాలో పాల్గొన్నారని, సుమారు 2,650 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. కళాశాల జెకెసి కోఆర్డినేటర్ వెంకటేశులు, వివిధ కళాశాల ప్రిన్సిపల్, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పావగడలో నిత్య పూజలు అందుకుంటున్న శీతలాంబ దేవి శని మహాత్మ విగ్రహాలు..

జిల్లా ఆధ్యాత్మికం మేజర్ న్యూస్ :



కర్ణాటక రాష్ట్రం పావగడ పట్టణంలో వందలాది సంవత్స రాలా క్రితం వెలసిన ఆలయాలలో నిత్య పూజలు అందుకుంటూ భక్తుల కోరికలు నెరవేర్చే దేవత మూర్తులుగా పేరొందిన శని మహాత్ముని దర్శనార్థం అనునిత్యం వస్తున్న వేలాదిమంది భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలుగని రీతిలో ధర్మకర్తల మండలి సభ్యులు చేపడుతున్న సేవలు నిలుస్తాయని చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నది నగ్నసత్యమే ఆలయంలో వెలసిన శని మహాత్ముని శీతలంబ దేవినీ దర్శించుకున్న భక్తాలలో సినిమాహాత్మను ఆలయ సమీపంలోనే నిత్య పూజ అందుకుంటున్న అంజనాదేవి ప్రియ సుతుడైన ఆంజనేయస్వామిని దర్శించుకున్న భక్తాదుల కుఆలయ అభివృద్ధి సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద కేంద్రం ద్వారా అన్న ప్రసాదకేంద్రానికి వచ్చిన వందలాది మంది భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలుగును రీతిలో స్వామివారి అన్న ప్రసాదాన్ని అందించి తమ సేవని రతిని చాటుకుంటున్నారని పలువురు బకాదులు చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా ఆలయ అభివృద్ధి సంఘం వారిచే నిర్వహిస్తున్న భవనంలో తలనీలాలో సమర్పించే భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగని రీతిలోసేవలు అందించడం హర్షనీయమని స్వామి వారి భక్తా దు లు ఆత్మానందముతో చర్చించుకొంటున్నట్లు తెలుస్తోందడంలో ఎలాంటి సందేహం లేదు అన్నది నగ్నసత్యమే దూర ప్రాంతాల నుండి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది చేస్తున్న సేవలు ఆదర్శంగా ఉంటాయని స్వామి వారి భక్తాదులు చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది.





# నూతన ఎస్సైని సన్మానించిన మాజీ జెడ్పీటిసి



అగళి మేజర్ న్యూస్ :అగళి పోలీస్ స్టేషన్లో ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వీరేష్ ని పోలీస్ స్టేషన్లో మాజీ జడ్పిటిసి రామకృష్ణ యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సై వీరేష్ కి శాలువా కప్పి సన్మాన కార్యక్రమం నిర్వహించి ఎస్సై వీరేశ్ తో కొద్దిసేపు ముచ్చటించారు. పోలీసు స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వరమే కేసులు విచారణ చేసి న్యాయం చేయాలని మాజీ జెడ్పిటిసి రామకృష్ణ యాదవ్ ఈ సందర్భంగా కోరారు.

# విద్యుత్ చార్జీలు పెంచి పేదలపై భారం మోపిన వైసిపి ప్రభుత్వం

## – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో– ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను ఇష్టానుసారంగా పెంచి పేద ప్రజలపై భారం మోపిందని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు. గురువారం ఆమె మహిళలతో మాటమంతి కార్యక్రమంలో భాగంగా 40వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 35వ డివిజన్ మంగళవారి కాలనీలో పర్యటించి స్థానిక ప్రజలనుంచి పలు సమస్యలను తెలుసుకున్నారు. శ్రీలత మాట్లాడుతూ ఇక్కడ ఏఇంటికి వెళ్లిన ఏమహిళను అడిగిన వైకాపా ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచడం ద్వారా విపరీతంగా బిల్లులు వచ్చి లైట్ కానీ ఫంకా కానీ వేయలంటేనే భయంగా ఉందని వాపోతున్నారన్నారు. ఈ జగన్ రెడ్డి ప్రజలను కరెంట్ ఉన్న పెరిగిన రేట్లతో ఉపయోగించుకునే పరిస్తితి లేక తిరిగి కరెంట్ లేని కాలానికి ప్రజలను తీసుకెళ్లాడని ఒక్క ఛాన్సు అని అధికారం కట్టపెడితే జీవితాలలో వెలుగులు లేకుండా చేసాడన్నారు. డివిజన్ లో మురుగుకాలువలు అధ్వాన్నంగా ఉన్నాయని దీనికి తోడు మంచినీటి కొరతకుడా విపరీతంగా ఉందని ప్రజలకు ఏ మాత్రం మేలు చేయమి ఈ వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోరే జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# కళ్యాణదుర్గంలో జనసునామి

## భారీ జన సందోహంతో అమిలినేని ర్యాలీ





















## ఆర్యవైశ్య రాజకీయ కమిటీ చైర్మన్ ఎన్నిక



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గంలో రాజకీయ కమిటీ చైర్మన్ గా బుక్కపట్నం గ్రామానికి చెందిన పోలేపల్లి ప్రశాంత్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసామని శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీ కే రాము ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఈ సత్యసాయి జిల్లాకు మొట్టమొదటి సారిగా రాజకీయ కమిటీ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్ కి, గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వరులకు, అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణకు, రాష్ట్ర పొలిటికల్ చైర్మన్ కోటా సత్యనారాయణకు, మహాసభ కార్యదర్శి తిరువీధుల జగదీష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై నమ్మకం వహించి ఈ బాధ్యతను అందజేసిన మహాసభ కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీ సత్య సాయి జిల్లాలో ఆర్యవైశ్యులకు అందుబాటులో ఉంటానని ఆర్య వైశ్యులు రాజకీయంగా బలోపేతానికి తగిన విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. మార్చి రెండవ తేదీ హిందూపురం పట్టణంలో వాసవి ధర్మశాల నందు శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమం అధ్యక్షులు జేపీకే రాము అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూల నుండి ఆర్య వైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది.

## 3న బహిరంగ వేలం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 19న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీన ముగిస్తాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయం చుట్టూ ఏర్పాటు చేసుకొని అంగ్గళ్ల వారితో రుసుము వసూలు చేసుకునేం దుకు మార్చి 3న పట్టణంలోని మున్సి పల్ కార్యా లయంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు మూడు లక్షలు దరా వత్తు చెల్లించి పాల్గొన వచ్చని మున్సిపల్ కమిషనర్ తెలియ జేశారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తలుపుల, మేజర్ న్యూస్ :మండలంలోని రాజనాళ్ళవారిపల్లి లో గంగమ్మ దేవస్థానం పునః నిర్మాణంలో భాగంగా గురువారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## మడకశిర టిడిపి అభ్యర్థిని మార్చకపోతే ఓటమి తప్పదు

### – క్లష్టర్ ఇంచార్జులు, ప్రధాన కార్యదర్శులు



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర ప్రాంత టీడీపీ అభ్యర్థి సునీల్ కుమార్ ను పార్టీ అధిష్టానం మార్చని పక్షంలో నియోజక వర్గంలో పార్టీ ఓటమి పాలు కావడం తథ్యం అని క్లష్టర్ ఇంచార్జు, ప్రధాన కార్యదర్శులు జోష్యం చెప్పారు. గురువారం పట్టణంలోని బాలాజీ నగర్ లో వుంటున్న పార్టీ కార్యాలయంలోపార్టీఅనుబంద సంఘాల ప్రతినిధులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతు అభ్యర్థి సునిల్ ను జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మార్చాలని డిమాండ్ చేశారు. పార్టీ పెద్దలు ప్రకటించిన డాక్టర్ సునీల్ కుమార్ ను తప్పించి వేరే వాళ్ళకి అభ్యర్థిత్వం కట్టబెట్టాలని లేనిపక్షంలో తాము పార్టీ పదవులకు, పార్టీ సభ్యత్వంకు మూకుమ్మ డిగా రాజీనామాలు చేస్తామని తెలిపారు. గడిచిన నాలుగున్నర సంవత్సరా లుగా పార్టీకి కష్టపడి పనిచేసిన వాళ్ళకు టికెట్ కేటాయించకుండా, ప్రత్యు ర్థులతో మిలాకత్ అయ్యి, పార్టీ శ్రేణులు పార్టీని ఏ మాత్రం పట్టించుకోని కేవలం స్వలాబార్జనకే ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తులకు అభ్యర్తిత్వం కట్టబెట్టడం ఈ ప్రాంత పార్టీ కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. మడకశిరలో టిడిపి గెలవాలంటే టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ ను మర్చల్సిందేనని ఖరాఖండిగాతేల్చిచెప్పేసారు. అదేవిధంగా టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ కాకుండా వేరే ఎవరికీ ఇచ్చిన త్రికరణ శుద్ధితో పని చేస్తామని, లేకపోతే మా ఇంట్లో మేము ఉంటామని తెలిపారు. సునిల్ ను అభ్యర్థిత్వంలో మార్పుచేయని ప్రక్షంలో ఐదు మండలాల పరిధిలో వుంటున్న క్లస్టర్ఇంచార్జులు , ప్రధాన కార్యదరర్శులు ఏకతాటిపై ముఖమ్మడిగా రాజీనామాలు చేస్తామని అధినేత చంద్రబాబుకు విన్నవించుకున్నారు.

### మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో

## ఐదవ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబ డిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 సంవత్సరానికి ఐదో తరగతికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్, పి.ఎం.కె. సంగీత కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాలో 15 బిసి గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇందులో ఏడు బాలికలకు, ఎనిమిది బాలురకు బాలికలకు ఉన్నాయన్నారు. 400 సీట్లు బాలురకు, 560 సీట్లు బర్తి చేయనున్నారు. ప్రతిభ ఆధారంగానే సీట్లు భర్తీ చేయనున్నారు.బాలికలకు నార్పల, గోనబావి , డి హీరేహల్, గుడిబండ, బుక్కప ట్నం, టేకులోడు, నసనకోట, బాలురకు కొనకొండ్ల, కుందుర్పి, లేపాక్షి, రేగాటిపల్లి ,పేరూరు, రొ ద్దం 1, రొద్దం 2 , గుండుమల గురుకులాల పాఠశాలల్లో ప్రవేశానికి విద్యార్థులు ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు .పేరు, పుట్టిన తేదీ, తండ్రి ,సంరక్షకులు, మొబైల్ నెంబర్ తదితర ప్రాథమిక వివరాలతో పాటు రూ.100 చెల్లించినట్లయితే జనరల్ నెంబర్ వస్తుందని, ఈ నెంబర్ ఆధారంగా https://mjpapbcwreis.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు నమూనాను ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. గురుకుల పాఠశాలల విజయవాడ ఆఫీస్ లో కానీ నేరుగా అందజేసిన దరఖాస్తులు పరిగణ లోకి తీసుకోరన్నారు. మార్చి 1 నుండి 31 వరకు దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపారు. బిసి-ఈబీసీ కి చెందిన వారు 01-09-2013 నుండి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలి,SC & ST చెందిన వారు 01-09-2011 నుండి 31-08-2015 మధ్య జన్మించి ఉండాలి . 2022-23, 2023-2024 విద్యా సంవత్సరాల్లో 3 ,4 తరగతులు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతూ ఉండాలి . విద్యార్థుల తల్లిదండ్రుల / సంరక్షకులు. వార్షిక ఆదాయం (2023-24 ) రూ.1,00,000-00 మించకూడదన్నారు. దరఖాస్తు చేయు అభ్యర్థులపై అర్హతలను పరిశీలించుకొని సంతృప్తి చెందిన తర్వాత తేదీ 01-03-2024 నుండి తేది 31-03-2024 వరకు వెబ్సైట్లో ఏదేనా ఇంటర్నెట్ సెంటర్ నుండి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, పాస్ ఫోటో, పుట్టిన తేదీ, కులము వివరములు, 3, 4 తరగతులు చదివిన పాఠశాల వివరములు, తల్లిదండ్రుల రేషన్ కార్డు నెంబర్ ఇంటి అడ్రస్ మొదలగు వివరములు అందుబా టులో ఉంచుకోవాలన్నారు. దరఖాస్తు చేయు విధానంలో ఏమైనా సందేహాలున్నచో కార్యాలయపు పని వేళలల్లో మీకు దగ్గరలో ఉన్న సంబంధిత స్కూలు ప్రిన్సిపల్ ను సంప్రదించాలని తెలిపారు.నరసాపురం( నార్పల) (బాలికలు) - 9000861117, గోనబావి ( బాలికలు ) -9492323484, డి.హీరేహల్ ( బాలికలు ) - 8886219881, నసనకోట ( బాలికలు)-7702218628,టేకూలోడు ( బాలికలు ) -9866559655, బుక్కపట్నం ( బాలికలు ) -9110397995, గుడిబండ ( బాలికలు ) -9849669901, కొనకొండ్ల ( బాలురు ) -9052316764,కుందుర్పి ( బాలురు ) -9966145662, లేపాక్షి ( బాలురు ) -9866559652, రేగటిపల్లి ( బాలురు ) -9502766938,పేరూరు ( బాలురు ) -9515120268, రొద్దం 1 ( బాలురు ) -9490884949,రొద్దం 2 ( బాలురు ) -8341212309/ 9490884949 గుండుమాల ( బాలురు ) - 9676961336/ 9000319772 లకు సంప్రదించాలని తెలిపారు.